అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com
# అక్షర కలం
aksharakalam@gmail.com
తెలుగు దినపత్రిక

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 314 | 25-12-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

## మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

బాహుబలి రాకెట్ ప్రయోజెం విజయవంతం
అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్

2 లో..



భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలు రాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది.



2 లో..

## సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త

పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా
నేరుగా విడుదల చేస్తానని ప్రకటన
గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు
గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన
కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి
కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి



గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు.



2

డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరణ తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా

## ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

శిలాజ ఇంధనాల వాడకం కూడా ఓ కారణం
నేను మూడ్రోజుల్లోనే ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డా
కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



2 లో..

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీక రిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్‌కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమం లో మంత్రి మాట్లాడుతూ, భారత దేశం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధానాల ను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలు ష్యానికి ఒక కీలక కారణమవుతోందని అన్నారు. 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌పెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను.

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడుల వంచుతాం
కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక



గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు.

2 లో..

## ఓటిఎస్‌ను వినియోగించుకోండి

కమిషనర్ ఆర్‌వీ కర్ణన్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి



ఆస్తిపన్ను బకాయిలపై వడ్డీ మాఫీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ సూచించారు. పన్ను బకాయిలపై వడ్డీని 90 శాతం మాఫీ చేస్తూ పురపాలక శాఖ వన్ టైం స్కీమ్ (ఓటీఎస్) ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తుల యజమానులు ఓటీఎస్‌కు అర్హులని, ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31వ తేదీ వరకు ఓటీఎస్ గడువు ఉందని పేర్కొన్నారు. విలీన మునిసిపాల్టీల పరిధిలోనూ మాఫీ వర్తిస్తుం దని, పన్ను చెల్లింపుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బల్దియా పౌర సేవ కేంద్రాలు, బిల్ కలెక్టర్లు, మీ సేవా, ఆన్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా పన్ను చెల్లించవచ్చున్నారు.



2 లో..

## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

## వైకుంఠ ఏకాదశికి సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశికి బారీగా ఏర్పాట్లు చేస్తు న్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమం



లో ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ అర్చకులు ఆహ్వానించారు. సిఎంను ఆయన నివాసంలో కలిసిన వీరు స్వామి ప్రసాదాలను అందించి, వైకుంఠ ఏకాదశి దర్శానానికి ఆహ్వానించారు.

## మాజీ ఎమ్మెల్యే పీటీ కుంజు ముహమ్మద్ అరెస్ట్

తిరువనంతపురం,

మలయాళ చిత్ర దర్శకుడు, మాజీ ఎమ్మెల్యే పీటీ కుంజు ముహమ్మద్ అరెస్ట్ అయ్యారు. మహిళపై లైంగిక వేధింపుల కేసులో ఆయన్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు . అయితే, కాసేపటికే అతను బెయిల్‌పై విడుదలైనట్లు చెప్పారు. ఇటీవలే జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ కేరళ కోసం మలయాళ చిత్రాలను ఎంపిక చేసే పక్రియ కోసం కుంజు ఓ హోటల్‌లో బస చేశారు. ఆ సమయంలో ఓ మహిళను కుంజు లైంగిక వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

## ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

**శిలాజ ఇంధనాల వాడకం కూడా ఓ కారణం**

**నేను మూడ్రోజుల్లోనే ఇన్‌ఫెక్షన్ బారిన పడ్డా**

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీకరిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, భారతదేశం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధానాలను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలుష్యానికి ఒక కీలక కారణమవు తోందని అన్నారు. 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌పెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. పెద్దఎత్తున శిలాజ ఇంధనం వాడకమే ఇందుకు కారణమవుతోంది. మనం ప్రత్యామ్నాయ పరిష్కరాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రజలు వెనకాడుతున్నారు' అని గడ్కరి అన్నారు. బయో ఇంధనాల వాడకం ద్వారా స్వయం సమృద్ధి భారత్ దిశగా మనం ముందుకు వెళ్లలేమా అని గడ్కరి ప్రశ్నించారు. తాను 100 శాతం ఇథనాల్‌తో కారును వాడుతున్నానని, ఇది 60 శాతం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేస్తోందని, పొల్యూషన్ అనేదే లేదని చెప్పారు. గతంలోనూ నితిన్ గడ్కరి ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుండటంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ ఎప్పుడు వచ్చినా రెండు మూడు రోజులే ఉంటానని, ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనుకుంటానని చెప్పారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది.కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది. బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. 'నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా' అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

**లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడుల వంచుతాం**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక**

**కరీంనగర్, అక్షరకలం ప్రతినిధి**

గ్రామ పంచాయతీలకు నెలరోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

**రద్దుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరణ**

**తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు. అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక ప్రక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

## నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నా

**ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్**

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. మిగతా ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు, ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని వ్యాఖ్యానించారు. 'నేను ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ గెలుస్తుంది. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం కలిపి మొత్తం 300 డివిజన్లు గెలుస్తాయి. గ్రేటర్ హైదరాబాద్ అంతటా ప్రచారం చేస్తా.. కాంగ్రెస్ పథకాలను వివరిస్తా అని దానం నాగేందర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో గెలిచిన 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు దిశగా గులాబీ పార్టీ పోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు అందరూ తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని చెబుతున్నారు. ఈ క్రమంలో దానం నాగేందర్ మాత్రం తాను కాంగ్రెస్‌లో ఉన్నానని ఒప్పుకున్నారు. హైకమాండ్ నుంచి స్పష్టమైన హామీ రావడంతోనే దానం నాగేందర్ ఈ ప్రకటన చేశారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

**బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం**

**అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్**

**తిరుపతి,**

**భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది.**

**హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి**



శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహిoచింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు. ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త

**పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా**

**నేరుగా విడుదల చేస్తానని ప్రకటన**

**గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు**

**గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన**

**కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి**

**కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి**

**మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి**

గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# నేనున్నంత కాలం..నీకు అధికారం కల్లే

**రాష్ట్రంలో బిఆర్ఎస్, కెసిఆర్ ఇక గత చరిత్రే**

**కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు**

**వరుస ఓటములు ఎదురయినా సిగ్గురాలేదా**

**నన్నూ..నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టినా పట్టించుకోలే**

**కేసులు పెట్టి జైలుకు తోసినా లాభం లేదని మిన్నకున్నా**

**ఫామ్‌హౌజ్‌నే జైలుగా మార్చుకుని ఉంటున్నావని గుర్తుంచుకో**

**నీలా పాస్‌పోర్టు బ్రోకర్ దందా చేసి పైకి రాలేదు**

**సొంత చెల్లిని మెడబట్టి గెంటిన కెటిఆర్ నాపై విమర్శలా**

**నీలాంటి వారిని చాలామందిని చూసా..గుర్తుంచుకో**

**కిందిస్థాయి నుంచి వచ్చి సిఎంగా అయ్యా**

**కొడంగల్ సభలో కెసిఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన రేవంత్**

**మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి**



తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్ల పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నానని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మీ ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం. ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం.

# ఆరావళి పర్వత విధ్వంసాన్ని అడ్డుకోవాలి

## దేశ పర్యావరణానికి విఘాతం కలిగించరాదు

## కేంద్రం తీరుపై మండిపడ్డ బివి రాఘవులు

హైదరాబాద్,




ఢిల్లీకి సమీపంలోని అరావళి పర్వత శ్రేణుల్లో కార్పొరేట్ల హిల్ హౌస్‌లు పెరిగిపోతున్నాయని, పర్యావరణానికి, నీటి వనరులకు ఇది తీవ్ర నష్టమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరా÷-యవారణ విధ్వంసానికి పరాకాష్ట అన్నారు. హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జ్యోతితో కలిసి విలేకరుల సమావేశంలో రాఘవులు మాట్లాడారు. ఆరావళి విధ్వంసాన్ని అడ్డుకోకపోతే దేశానికి తీవ్ర ముప్పు తప్పదన్నారు. ప్రకృతిని విధ్వంసం చేసుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలు డిస్కంలను ప్రయివేటు పరం చేసేందుకే మోడీ ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చిందన్నారు. తాజాగా ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో దేశానికే అత్యంత ప్రమాదకరమైన నాలుగు చట్టాలకు కేంద్రం ఆమోద ముద్ర వేసుకుందని, వాటి పరిణామాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించబోతున్నాయని హెచ్చరించారు. వాటికి వ్యతిరేకంగా కలిసొచ్చే శక్తులన్నింటిని, పార్టీలను కలుపుకుని దేశవ్యాప్త పోరాటాలను నిర్వహించబోతున్నామని తెలిపారు. కార్పొరేట్లకు అధిక లాభాలు గడించేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఇప్పటివరకూ విద్యుత్ పంపిణీ వ్యవస్థ 99 శాతం ప్రభుత్వ ఆధీనంలో నడిచేదని, దాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే మోడీ సర్కారు విద్యుత్ సవరణ చట్టాన్ని చేసిందని విమర్శించారు. ఈ చట్టం వల్ల క్రాస్ సబ్సిడీ ఎగిరిపోతుందని, రైతులు, పేదలు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కోల్పోతారని వివరించారు. అదాని, అంబాని, గోద్రెజ్, సుజాన్, వంటి విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఎప్పటి నుంచో పంపిణీ వ్యవస్థను తమకివ్వాలని ఒత్తిడి తేవడంతోనే మోడీ సర్కారు ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. తెలంగాణలో మూడో డిస్కమ్ ఏర్పాటును రేవంత్‌రెడ్డి సర్కారు ప్రకటించడాన్ని తప్పుబట్టారు. 'విబి జి ఆర్‌ఎఎంజి' చట్టం రాష్ట్రాలకు పెనుభారంగా మారబో తోందని, ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రాలు 40 శాతం నిధులను ఖర్చుచేయకపోతే కేంద్రం ఇచ్చే 60 శాతం నిధులను ఆపేస్తుందని తెలిపారు. దేశంలోనే ఎక్కువ పనిదినాలను వాడుకుంటున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోబోతున్నాయని నొక్కి చెప్పారు. 'సబ్‌కా బీమా సబ్‌కా రక్ష కాదు సబ్‌కీ బీమా కరోడ్‌పతికా రక్ష' అనే ఇన్సూరెన్స్ చట్టంలో మార్పులున్నాయని, విదేశీ సంస్థలకు ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని మోడీ సర్కారు కల్పించిందని విమర్శించారు. శాంతి పేరుతో తీసుకొస్తున్న న్యూక్లియర్ లయబులిటీ బిల్లు విదేశీ సంస్థలు కంపెనీలు స్థాపించే అవకాశాన్ని కలిస్తుందని, ప్రమాదాలు జరిగితే కంపెనీల బాధ్యత కాదని ఆ చట్టంలో పేర్కొనడం దేశానికే ప్రమాదకరమని హెచ్చరించారు. నిజమైన దేశభక్తులు ఎన్‌డిఎ, దాని మిత్రపక్షాలు కాదని, దేశ రక్షణ కోసం కొట్లాడుతున్న కమ్యూనిస్టులు, లౌకికశక్తులు, ప్రజలు నిజమైన దేశభక్తులని స్పష్టం చేశారు. బిజెపి చేతుల్లో ఇసి పావుగా మారిందన్నారు.

## హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

### దావాను తిరస్కరించిన ఫెడరల్ జడ్జ్




వాషింగ్టన్,

హెచ్-1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్ల భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు. విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాల అని అన్నారు. హెచ్-1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశం చేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్-1బి వీసాల కోసం వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. స్టిస్ హోవెల్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు. చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు. మరిన్ని చట్టపరమైన ఎంపికలను పరిశీలిస్తున్నామని అన్నారు. హెచ్1బి వీసా రుసుము పెంపుపై పలు కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మతసంస్థలు కూడా కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## అమెరికా నార్త్‌కరోలినాలో కూలిన వ్యాపార జెట్

### విమానంలోని ఏడురుగు దుర్మరణం

న్యూయార్క్,

అమెరికాలోని నార్త్ కరోలినా రాష్ట్రంలో ఒక వ్యాపార జెట్ కూలిపోయి, విమానంలో ఉన్న ఏడుగురు మరణించారు. నాస్కర్ బృందాలు మరియు ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఉపయోగించే నార్త్ కరోలినాలోని ప్రాంతీయ విమానాశ్రయంలో ఈ ప్రమాదం జరిగింది. రిటైర్డ్ నాస్కర్ డ్రైవర్ గ్రెగ్ బిఫిల్, అతని కుటుంబంతో సహా విమానంలో ఏడుగురు వ్యక్తులు ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రమాదం తర్వాత విమానం పేలి పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం గ్రెగ్ బిఫిల్ నడుపుతున్న కంపెనీకి రిజిస్టర్ చేయబడిన సెస్నా అ550 విమానం షార్లెట్‌కు ఉత్తరాన 72 కిలోమీటర్ల దూరంలో ఉన్న స్టేట్స్‌విల్లే ప్రాంతీయ విమానాశ్రయం నుండి బయలుదేరింది. కానీ ల్యాండ్ చేయడానికి ప్రయత్నిస్తుండగా కూలిపోయిందని నార్త్ కరోలినా హైవే పెట్రోల్ తెలిపింది. ప్రమాదం జరిగిన సమయంలో చినుకులు, మేఘావృతమైన వాతావరణం ఉందని ౦ఇఇబీచిIజీబిరIస వాతావరణ సంస్థ నివేదించింది. ఈ÷తిణరబింలిజీసI.ఇనీప పోస్ట్ చేసిన ట్రాకింగ్ డేటా ప్రకారం, విమానం ఉదయం 10 గంటల తర్వాత విమానాశ్రయం నుండి బయలుదేరింది, కానీ తిరిగి ల్యాండ్ అయ్యే ప్రయత్నంలో కూలిపోయి మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంపై జాతీయ రవాణా భద్రతా బోర్డు ,ఎఫ్ఎ దర్యాప్తు ప్రారంభించాయి.

## మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు



### గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు

### సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ

### కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు

ములుగు,

మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాలతోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది. దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా. ఈ సారిగా నూతనంగా నిర్మించిన గ్దదెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్ద రాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండేలా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్దదెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గ్దదెలను సమ్మక్క-సారలమ్మ గ్దదెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గ్దదెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో వెదురు బొంగులతో డెకరేషన్ చేస్తారు.

## జగన్‌కు జ్వరం..కార్యక్రమాలు రద్దు

పులివెందుల,

వైసిపి అధినేత వైఎస్.జగన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న కారణంగా డాక్టర్ల సూచన మేరకు బుధవారం)కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ మేరకు వైసిపి ఎక్స్ వేదికగా ఈ ప్రకటనను విడుదల చేసింది. పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ ఇడుపులపాయలో ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే, మధ్యాహ్నం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, అనారోగ్యం కారణంగా ఈ కార్యక్రమాలు రద్దయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం పులివెందుల సీఎస్ఐ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొనే అవకాశం ఉంది.

## - రైలులో యువకుడికి గుండెపోటు

### అధికారుల నిర్లక్ష్యంతో చికిత్స అందక మృతి

ముంబై,

ముంబైలోని స్థానిక రైలులో ప్రయాణిస్తున్న యువకుడు గుండెపోటుకు గురై చికిత్స పొందలేక మృతి చెందాడు. ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్-పన్వేల్ రైలులో ప్రయాణిస్తున్నప్పుడు ఛాతీ నొప్పి వచ్చి హర్ష్ పటేల్ (25) కుప్పకూలిపోయాడు. తోటి ప్రయాణికులు వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. ఆ యువకుడిని వెంటనే వాషి స్టేషన్‌లో దింపి 108 అంబులెన్స్‌లో ఉంచారు. కానీ ఈ సమయంలో అంబులెన్స్ డ్రైవర్ భోజనం చేయడానికి వెళ్ళాడు. చాలా సేపటి తర్వాత, హర్ష్‌ను చివరకు పోలీసు జీపులో నవీ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఆసుపత్రికి తరలించారు. కానీ ఆ యువకుడు ఆసుపత్రికి చేరుకునే సమయానికి ప్రాణాలు కోల్పోయాడు. మరణానికి కారణం గుండెపోటు అని, సకాలంలో చికిత్స పొంది ఉంటే యువకుడిని కాపాడి ఉండేవారని వైద్యులు తెలిపారు. 24 గంటలూ అంబులెన్స్‌లో ఉండాల్సిన డ్రైవర్లు ప్రత్యామ్నాయ మార్గాలు తీసుకోకుండా భోజనం చేయడానికి వెళ్లకూడదని, జరిగినది తీవ్రమైన నిర్లక్ష్యం అని యువకుడి కుటుంబం ఆరోపించింది. రైల్వే పోలీసులు కూడా తీవ్ర నిర్లక్ష్యంగా ఉన్నారని ఆ కుటుంబం చెబుతోంది. వాషి స్టేషన్‌లో స్ట్రెచర్లు, వీల్‌చైర్లు, ప్రథమ చికిత్స పెట్టెలు లేదా సిపిఆర్-శిక్షణ పొందిన రైల్వే అధికారులు లేరని, హర్ష్ పటేల్ అత్యవసర సంరక్షణ, చికిత్స పొందకుండానే మరణించారని ఆమె సోదరి అమిక ఆరోపించింది.

## ఎఐ సాయంతో హైటెక్ కాపీయంగ్

### ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు

### ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

హైదరాబాద్,

ఎఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఎఐ వచ్చింది. ఈ ఎఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్-టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు? అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ఉద్యోగ పరీక్షల్లో హైటెక్ కాపీయింగ్ ముప్పు మరోసారి వెలుగుచూసింది. ఆధునిక సాంకేతికతను అక్రమ మార్గాల్లో వినియోగిస్తూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

### అంతరిక్షంలో ప్రపంచసహకారంతో ముందుడుగు

### ఇస్రోకు ప్రధాని మోడీ అభినందనలు..

### చంద్రబాబు, లోకేశ్ అభినందనల

న్యూఢిల్లీ/అమరావతి,

శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## సృష్టి తరహాలో మరో మోసం బట్టబయలు

### పిల్లలను విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు

### 12మంది ముఠా సభ్యుల అరెస్ట్

హైదరాబాద్,


తాజాగా భాగ్యనగరంలో మరో సృష్టి కేసు వెలుగులోకి వచ్చింది. పసి పిల్లలను అమ్ముతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. పిల్లల విక్రయానికి లక్షల్లో లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. గతంలో సరోగసి పేరుతో దంపతుల నుంచి లక్షల్లో వసూలు చేసి, పిల్లలను అక్రమంగా విక్రయించిన సృష్టి కేసు రాష్ట్రంలో ఎంతటి సంచలనాన్ని సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో పసిపిల్లలను తెచ్చి అంటగట్టడం ద్వారా లక్షల్లో దోచుకున్న ముఠా గుట్టురట్టయ్యింది. దాదాపు 12 మంది ముఠా సభ్యులను అరెస్ట్ చేసిన పోలీసులు.. వారి బారి నుంచి పిల్లలను రక్షించారు. వివరాల్లోకి వెళితే.. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయిస్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లగా పని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెనకాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !

భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవుతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృధా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మాలన జరిగిందని చెబుతూనే..మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేదలుగా మారే ప్రరమాదం ఏర్పడింది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగలగాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్య్రంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్ధం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగంయం తప్ప మరోటి కాదు. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామ మాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపోతున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణాల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది. ఇది గమనించకుండా పేదరికం నుంచి విముక్తి పొందారని, పేదరికం తగ్గిందని లెక్కలు వేసుకోవడం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.



## వి బి జి రామ్ జి బిల్లు వికలాంగుల జీవనోపాధి హక్కులపై దాడి

**వెంటనే బిల్లును రద్దు చేయాలి**

**ఎన్ పి ఆర్ డి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ**

**యాదాద్రి భువనగిరి అక్షరకలం**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ( ఎం జి ఎన్ ఆర్ ఈ జీ ఏ) స్థానంలో వికసిత్ భారత్ ? రోజ్‌గార్, ఆజీవికా మిషన్ (గ్రామీణ) బిల్లు, 2025 (వి బి జీ రాం జీ బిల్లు) వికలాంగుల జీవనోపాధి పై తీవ్ర ప్రభావం చూపుతుందని, కేంద్రం తీసుకువచ్చిన బిల్లు రద్దుచేసే వరకు ఉద్యమం కొనసాగిస్థామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ హెచ్చరించారు. బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ముఖ్య నాయకుల సమావేశం జిల్లా కేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా వనం ఉపేందర్ మాట్లాడుతూ నిరుద్యోగం, భూమిలేని, పేదరికంలో ఉన్న వికలాంగులకు, గ్రామీణ ప్రాంతంలో ఉపాధికి కల్పించేందకు ఇరవై ఏళ్ల క్రితం ఉపాధి హామీ పథకం వచ్చిందన్నారు. నిధుల కొరత, పని నిరాకరణ, డిజిటల్ హాజరు వ్యవస్థలు మరియు పని ప్రదేశాలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వలన వికలాంగులలో పని చేసే వారి సంఖ్య తగ్గిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 6,38,088 మంది వికలాంగులు ఈ పథకం కింద ఉపాధి పొందారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన బిల్లు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు .గ్రామీణ ప్రాంతంలోని వికలాంగ కార్మికులకు జీవనోపాధిని మరింతగా కోల్పోయేలా చేస్తుందన్నారు.ఈ బిల్లు 125 రోజుల పనిని అందిస్తుందనే వాదన పూర్తిగా తప్పుదారి పట్టించేదిగా ఉందని, ఉద్దేశపూర్వకంగా నిధుల కొరత కారణంగా సగటు ఉపాధి 50 రోజుల కంటే తక్కువగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన బిల్లు వికలాంగుల హక్కులను బలహీనపరుస్తుందన్నారు గ్రామీణ వికలాంగ కార్మికుల జీవనోపాధి, గౌరవం మరియు మనుగడకు ముప్పు కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టం, 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం స్ఫూర్తికి భిన్నంగా ఉందని అన్నారు. ఈ పథకం పేరు నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ఆమోదయోగ్యం కాదని అన్నారు.నూతన బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షణ కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురుపంగా ప్రకాష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లేపల్లి స్వామి, జిల్లా కోశాధికారి కొత్త లలిత, నాయకులు శ్రీహరి, గోపి, మురళి నాయక్ ,లింగ నాయక్, పాల్గొన్నారు.




## క్రిస్మస్ శుభాకాంక్షలు

**ఎన్ సీ సీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు పాస్టర్ జాన్ జాంగిర్**

**యాదాద్రిభువనగిరి అక్షరకలం**



తెలంగాణ రాష్ట్రమంతటా క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుపుకొనుటకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్ లకు క్రిస్టియన్ సోదరుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ జాన్ జహంగీర్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని క్రిస్టియన్ చర్చిలకు రంగులు, విద్యుత్ దీపాలు ఏర్పాటుకు సాయం చేయడం, హర్షణీయమని ఆయన అన్నారు. భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో క్రిస్మస్ వేడుకలు జరుపుకునేందుకు ప్రత్యేక నిధులు కేటాయించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , భువనగిరి శాసన సభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో శాంతి సామరస్యాలల్లో అగ్రభాగాన ఉండాలని, మేము ప్రార్ధనలు చేస్తామన్నారు. ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అందరు నాయకులకు, అధికారులకు, పెద్దలకు, రాష్ట్ర ప్రజలందరికీ " క్రిస్మస్ శుభాకాంక్షలు" తెలుపుతున్నామన్నారు.

## నందికొండ మున్సిపల్ కార్మికులు కమిషనర్ కు వినతి

### కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు లేవుజీతాల్లేక పస్తులుండాల్సి వస్తోందని కార్మికుల ఆవేదన

**అక్షర కలం నాగార్జునసాగర్**

నందికొండ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది,ఊరంతటినీ శుభ్రం చేసే చేతులకు ఐదు నెలలుగా వేతనాలు అందకపోవ డంతో వారి జీవితాలు అంధకారంలో ఉన్నాయి,తమ న్యాయమైన వేతనాల కోసం బుధవారం నాగార్జునసాగర్ నందికొండ కార్మికులు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కు వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా న్యాయపరంగా రావాల్సిన 5 నెలల జీతాలు తమకు ఇప్పించాలని కమిషనర్ కు తెలిపారు,ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల నాయకులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు పట్టణానికి వెన్నెముక వంటి వారు వారి శ్రమను దోచుకోవడం తప్ప,వారి సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం అధికారుల వైఫల్యానికి నిదర్శనం,ఐదు నెలల పాటు జీతం లేకుండా సామాన్య మధ్యతరగతి కుటుంబం బతకడం అసాధ్యం,కానీ కిరాణా కొట్టులో అప్పు



పుట్టడం లేదు పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేకపోతున్నాం,కనీసం అనారోగ్యం వస్తే మందులు కొనుక్కోవడానికి కూడా రూపాయి లేక అల్లాడిపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి నందికొండ మున్సిపల్ కార్మికుల బకాయిలు వెంటనే విడుదల చెయ్యాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మున్సిపల్ సిబ్బందికి తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపల్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఐదు నెలల వేతనాలను త్వరలోనే విడుదల చేయనుందని అన్నారు అందుకు కావలసిన వివరాలను ఇప్పటి కే ప్రభుత్వానికి వివరాలను పంపినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**యేసుక్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి, త్యాగం, సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయన్న మంత్రి**

**అక్షరకలం నల్గొండ**



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు, తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.యేసుక్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి, త్యాగం, సేవా భావాన్ని మనకు గుర్తుచేస్తాయి. క్రిస్మస్ పండుగ సమాజంలో మానవత్వం, పరస్పర గౌరవాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ఈ పవిత్ర పర్వదినాన ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, సుఖశాంతులు వెల్లివిరియాలని కోరుకుంటూ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

## రహదారి ప్రమాదాలు తగ్గించేందుకు సహకారం అందించాలి

**జనవరి 1 నుండి 31 వరకు రోడ్డు భద్రత మాసోత్సవం**

**ప్రజలకు అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

వచ్చే సంవత్సరం నల్గొండ జిల్లాలో రహదారి ప్రమాదాలను పూర్తిగా తగ్గించేలా అన్ని శాఖలు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వచ్చే సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని శాఖలు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు సంభవించకుండా చూడాలని, అంతేకాకుండా రోడ్డు ప్రమాదాల కారణంగా క్షతగాత్రుల సంఖ్య పెరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. రహదారులు భవనాలు, పోలీస్, పంచాయతీరాజ్, ట్రాన్స్పోర్ట్, విద్య ఆర్టీసీ, మున్సిపల్ జాతీయ రహదారుల సంస్థ, తదితర శాఖలు వారి పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సరికొత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో 2023 లో రహదారులపై 59 బ్లాక్ స్పాట్స్ ఉండగా, 2025 నాటికి 30 తగ్గించడం జరిగిందని, అలాగే గతంలో ప్రతి సంవత్సరం 350 నుండి 400 వరకు రోడ్డు ప్రమాద మరణాలు ఉండేవని, అలాంటిది ఈ సంవత్సరం అన్ని శాఖల సమన్వయంతో 42 మరణాలను తగ్గించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల సహకారంతో 101 మంది రోడ్డు ప్రమాదాలలో క్షతగాత్రులు కావడం లేదా మరణించకుండా ఆపగలిగినట్లు ఆయన తెలిపారు. వచ్చే సంవత్సరం జిల్లాలో రహదారులపై బ్లాక్ స్పాట్స్ అన్నవే లేకుండా చేసేందుకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకించి సంక్రాంతిని దృష్టిలో ఉంచుకొని హైద్రాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా ప్రణాళిక రూపొందించాలని, చిట్యాల అండర్ పాస్, చిట్యాల లో ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా రహదారులు క్లియర్ గా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత జాతీయ రహదారుల సంస్థ ఆర్ అండ్ బి అధికారులు, స్థానిక మున్సిపల్ అధికారులపై ఉందని తెలిపారు. ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున మేళాలు నిర్వహించాలని, జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాలలో అన్ని శాఖలు భాగస్వామ్యం వహించి విజయవంతం చేయాలని కోరారు. రోడ్డు భద్రతపై కళాజాత, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. జాతీయ రహదారుల సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ట్రాన్స్పోర్ట్, ఆర్ఎం ఆర్టీసీ ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.




## పల్లె దవాఖానా సిబ్బందికి షోకాజ్ నోటీసులు

**యాదాద్రిభువనగిరి అక్షరకలం**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం రాఘవాపురం గ్రామం లోని పల్లె దవాఖానా ను జిల్లా కలెక్టర్ హనుమంతు రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రులకు వచ్చే పేషెంట్లకు సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తనిఖీ సమయంలో పల్లె దవాఖాన లో సిబ్బంది ఎవరు అందుబాటులో లేక పోవడం తో, ఎంఎల్ఎచ్పి సరిత, ఆశ కార్యకర్తలకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారి కి ఆదేశాలు జారీ చేశారు.

## నాణ్యతలేని వస్తువులను విక్రయించడం నేరమే

**టీబీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, రాజలింగు మోతె**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24**


:నాణ్యతలేని వస్తువులను విక్రయించడం నేరమని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజలింగు మోతె తెలిపారు. బుధవారం జాతీయ వినియోగాల హక్కుల దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నేటి పరిస్థితుల్లో వినియోగదారులు నిర్లక్ష్యానికి గురైతే తప్పనిసరిగా మోసపోతున్నారనీ, నకిలీ వస్తువులు, తప్పుడు ప్రకటనలు, అధిక ధరలు, లోపభూయిష్ట సేవలు ప్రజల జీవనంపై తీవ్ర దుష్ప్రభావంచూపుతున్నాయన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా మోసాలు చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్ ఇవ్వకపోవడం, అసలు ధరను దాచడం, నాణ్యతలేని వస్తువులు విక్రయించడం నేరమేనని, వినియోగదారులు ఇప్పటికైనా మేల్కొనాలనీ ఆయన సూచించారు. బిల్ లేకుండా ఒక్క రూపాయి ఖర్చు చేయవద్దనీ, ఉత్పత్తి వివరాలు, గడువు తేదీలు, ధరలు పరిశీలించకుండా కొనుగోలు చేయవద్దనీ, మోసానికి గురైతే భయపడవద్దు?ఫిర్యాదు చేయడం ద్వారా నష్టపరిహారాన్ని కోరవచ్చని ఆయన తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట






## బాగా ఆడినా సెలెక్ట్ చేయలేదు

### టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్

తాను మెరుగైన ప్రదర్శన చేసినా భారత సెలెక్టర్లు పట్టించుకోలేదని టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ అన్నాడు. ఆ సమయంలో కాస్త బాధపడినా.. తనకు తాను సర్ది చెప్పుకున్నానని తెలిపాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025ని ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార?ండ్ విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార?ండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్సులతో 101) విధ్వంసకర శతకంతో జార?ండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన ఇషాన్ కిషన్.. ఫలితం ఆశించకుండా తన ప్రయత్నం తాను చేస్తున్నానని తెలిపాడు. ఈ విజయం తన జీవితంలో మరిచిపోలేని అదుతేమైన క్షణమని చెప్పుకొచ్చాడు. 'నేను భారత జట్టుకు ఎంపిక కానప్పుడు చాలా బాధపడ్డాను. ఎందుకంటే నేను బాగా రాణించినా.. నాకు అవకాశం దక్కలేదు. ఇంకా నేను మెరుగ్గా ఆడలేమోనని నాకు నేను చెప్పుకున్నాను. బహుషా జట్టును గెలిపించాలేమో.. సమష్టిగా రాణించాలేమోనని భావించాను. ఇలాంటి పరిస్థితుల్లో నిరాశకు గురవ్వకుండా చూసుకోవడం కీలకం. కుర్రాళ్లకు నేను ఇచ్చే సలహా కూడా ఇదే. నిరాశ ఎప్పుడూ మిమ్మల్ని ఒక అడుగు వెనక్కి నెట్టేస్తుంది. నిరాశకు లోనవ్వకుండా మరింత కష్టపడేందుకు ప్రయత్నించాలి. మీపై మీకు నమ్మకం ఉండాలి. లక్ష్యంపై ఫోకస్ పెట్టాలి. చాలా సార్లు అవకాశం దక్కుతుందని చూస్తారు.



## ధోనీ స్థానాన్ని కార్తీక్ శర్మ భర్తీ చేసేనా?

భారత క్రికెట్ చరిత్రలో మహేంద్ర సింగ్ ధోనీ స్థానాన్ని భర్తీ చేయడం ఎవరికైనా ఒక పెద్ద సవాలు. ఫినిషర్‌గా, మెరుపు వేగంతో వికెట్ కీపింగ్ చేస్తూ మ్యాచ్‌లను గెలిపించే ధోనీ లాంటి ఆటగాడి కోసం భారత్ ఎప్పటి నుంచో వెతుకుతోంది. అయితే, తాజాగా ఐపీఎల్ 2026 వేలంలో జరిగిన ఒక సంఘటన చూస్తుంటే.. భారత్‌కు ఆ 'నెక్స్ట్ ధోనీ' దొరికేశాడన్న చర్చ మొదలైంది. ఆ సంచలన ఆటగాడే కార్తీక్ శర్మ. అబుదాబిలో జరిగిన ఐపీఎల్ 2026 వేలంలో రాజస్థాన్‌కు చెందిన 19 ఏళ్ల వికెట్ కీపర్ బ్యాటర్ కార్తీక్ శర్మ హాట్ టాపిక్ అయ్యాడు. కేవలం రూ. 30 లక్షల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన ఇతని కోసం ఫ్రాంచైజీల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. చివరకు చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా రూ. 14.20 కోట్లు వెచ్చించి ఇతనిని దక్కించుకుంది. ఐపీఎల్ చరిత్రలో ప్రశాంత్ వీర్‌తో కలిసి అత్యంత ఖరీదైన అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా (అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకుండా) కార్తీక్ శర్మ రికార్డు స ృష్టించాడు. చెన్నై జట్టు ధోనీ వారసుడి కోసం చూస్తున్న తరుణంలో, కార్తీక్ శర్మను ఎంచుకోవడం వెనుక ధోనీ హస్తం కూడా ఉందని వార్తలు వినిపిస్తున్నాయి.

## డ్యూ ఫ్యాక్టర్ నేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నాం

### సౌతాఫ్రాకి టీ20 కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్

ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా భారత్‌తో అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఆఖరి మ్యాచ్‌లో సౌతాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. డ్యూ ఫ్యాక్టర్ నేపథ్యంలోనే ఈ నిర?యం తీసుకున్నామని సౌతాఫ్రాకి టీ20 కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్ అన్నాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. సెకండ్ ఇన్నింగ్స్ సమయంలో మంచు కురిసే అవకాశం ఉంది. అదే జరిగితే కండిషన్స్ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతాయి. ఈ మ్యాచ్ గెలవడానికి మాకు మంచి అవకాశాలు ఉన్నాయి. మా ఫోకస్ అంతా ప్రపంచకప్‌పైనే ఉంది. మేం ఇక్కడ ఇంకొన్ని మ్యాచ్‌లు ఆడబోతున్నాం. మా బౌలింగ్‌లో కొన్ని మంచి సంకేతాలు కనిపిస్తున్నాయి. ఈ పర్యటనను విజయంతో ముగించాలని ఆశిస్తున్నాం. నోకియా స్థానంలో లిండే తుది జట్టులోకి వచ్చాడు.'అని మార్క్‌రమ్ చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచినా తాము ముందుగా బ్యాటింగ్ చేయాలనుకున్నామని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. 'మేం ముందుగా బ్యాటింగ్ చేయాలనుకున్నాం. వికెట్ బాగుంది. ఇక్కడ మంచు కురిసే అవకాశం లేదు. కాబట్టి భారీ లక్ష్యం నమోదు చేయాలని భావిస్తున్నాం. ప్రేక్షకులతో స్టేడియం నిండిపోయింది. ఈ మ్యాచ్ నుంచి మేం ఏం ఆశిస్తున్నామో తర్వాత తెలుస్తోంది. సిరీస్ డిసైడర్ మ్యాచ్ ఇది. మా ఆటను మేం ఆస్వాదించే ప్రయత్నం చేస్తాం. తుది జట్టులో మూడు మార్పులు చేశాం. హర్షిత్ రాణా స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రా రీఎంట్రీ ఇచ్చాడు. కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ జట్టులోకి వచ్చాడు. లక్నోలో శుభ్‌మన్ గిల్‌కు చిన్న గాయమైంది. దాంతో అతని స్థానంలో సంజూ శాంసన్ బరిలోకి దిగుతున్నాడు.'అని సూర్యకుమార్ యాదవ్ పేర్కొన్నాడు. ఈ ఐదు టీ20ల సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉన్న భారత్ ఈ మ్యాచ్ గెలిచి సిరీస్ కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ గెలిచి సిరీస్ సమం చేయాలని సౌతాఫ్రికా భావిస్తోంది.





## ఇషాన్ కిషన్ సిక్సర్లతో వీర విహారం!

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2025 సీజన్‌లో జార?ండ్ ఛాంపియన్‌గా నిలిచింది. హర్యానాతో గురువారం జరిగిన ఫైనల్లో ఇషాన్ కిషన్ సారథ్యంలోని జార?ండ్.. 69 పరుగుల తేడాతో గెలుపొందింది. ఇషాన్ కిషన్(49 బంతుల్లో 6 ఫోర్లు, 10 సిక్సులతో 101) విధ్వంసకర శతకంతో జార?ండ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. జార?ండ్‌కు ఇదే తొలి సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ టైటిల్. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జార?ండ్ నిరీ?త 20 ఓవర్లలో 3 వికెట్లకు 262 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్ భారీ శతకానికి తోడుగా కుమార్ కుశాగ్ర(38 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సులతో 81) హాఫ్ సెంచరీతో రాణించాడు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్, సుమిత్ కుమార్, సుమంత్ జాఖర్ తలో వికెట్ తీసారు. అనంతరం హర్యానా 18.3 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. యశ్వర్ధన్ దలాల్(22 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సులతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. నిశాంత్ సింధు(31), సమంత్ జఖర్(38) రాణించినా ఫలితం లేకపోయింది. జార?ండ్ బౌలర్లలో సుశాంత్ మిశ్రా, బాల్ క ృష? మూడేసి వికెట్లు తీయగా.. వికాస్ సింగ్, అంకుల్ రాయల్ రెండేసి వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌కు ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్ హైలైట్‌గా నిలిచింది. సెంచరీ అనంతరం తగ్గేదేలే అంటూ అతను చేసుకున్న సంబరాలు నెటిజన్లను ఆకట్టుకుంటుంది. ముఖ్యంగా సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాటేరమ్మ చిన్నకొడుకు చెలరేగడాని, కావ్య పాపను పట్టులేమని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సరిగ్గా టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి ముందే ఇషాన్ కిషన్ సెంచరీతో చెలరేగడం చర్చనీయాంశమైంది. భారత టీ20 జట్టులో శుభ్‌మన్ గిల్ తడబడుతుండటంతో ఇషాన్ కిషన్‌కు సెలెక్టర్లు అవకాశం ఇస్తారా? అనే చర్చ తెరపైకి వచ్చింది. వన్డేల్లో డబుల్ సెంచరీ బాదిన అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచిన ఇషాన్ కిషన్.. ఆ తర్వాత పేలవ ఫామ్‌తో భారత జట్టుకు దూరమయ్యాడు. ఐపీఎల్ ప్రదర్శనతో 22 ఏళ్ల వయసులోనే భారత జట్టులో చోటు దక్కించుకొని మూడు ఫార్మాట్‌లు ఆడిన ఇషాన్ కిషన్.. ఆ ఫామ్‌ను కొనసాగించలేకపోయాడు. మానసిక స్థితి సరిగా లేదని జట్టు నుంచి తప్పుకోవడం అతని కెరీర్‌పై ప్రభావం చూపించింది. ఆ తర్వాత దేశవాళీ క్రికెట్ ఆడాలనే బీసీసీఐ ఆదేశాలను బేఖాతరు చేయడంతో సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోయాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. సెంచరీతో మొదలుపెట్టిన ఇషాన్.. ఆ జోరును కొనసాగించలేకపోయాడు. దేశవాళీ క్రికెట్‌లో తిరిగి ఫామ్ అందుకున్న ఇషాన్.. రంజీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 2 సెంచరీలు, 2 హాఫ్ సెంచరీల సాయంతో 517 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ ప్రదర్శనను సెలెక్టర్లు పరిగణలోకి తీసుకుంటే అతను న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలు ఉన్నాయి.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ పర్యవేక్షణ జిల్లా కమిటీ సభ్యుడిగా పెద్ది రాజు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24:**

జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ పర్యవేక్షణ కమిటీ సభ్యుడిగా జిల్లాలోని మందమర్రి పట్టణానికి చెందిన పెద్ది రాజు ఎన్నికయ్యారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెద్ది రాజు మాట్లాడుతూ, జిల్లాస్థాయి కమిటీలు సభ్యుడిగా నియమించినందుకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులలో న్యాయపరమైన నిర్ణయాలు తీసుకుంటానని తెలిపారు.

# ఆసుపత్రి భవనం పూర్తి చేయాలని డీఈ ఆదేశాలు



**అక్షర కలం, ఆమనగల్లు :**

ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని టీజీఎంఎస్ఐడీసీ డీఈ కోటయ్య ఆదేశించారు. బుధవారం ఆయన ఆసుపత్రి భవనాన్ని సందర్శించారు. ఫిబ్రవరి నెల చివరి నాటికి భవనం పూర్తి కావాలని, కాంట్రాక్టర్ కు గడువు ఉందని అంతలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిఇ సూచించారు.

# దానవాయిగూడెం ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు. తెలిపిన - కాంగ్రెస్ నేత "చల్లా కృష్ణ"



**అక్షర కలం/ దానవాయిగూడెం:**

పాలేరు: దానవాయిగూడెం ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు 59వ, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి పొంగిలేటి అనుషరుడు "చల్లా కృష్ణ" క్రిస్మస్ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని, కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని కోరుతూ "చల్లా కృష్ణ" అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.

# యేసు బోధనలు విద్యార్థులకు స్ఫూర్తి దాయకం.

## విశ్వశాంతిలో క్రీస్తు జన్మదిన వేడుకలు.







**అక్షర కలం/ సత్తుపల్లి**

యేసు క్రీస్తు బోధనలు విద్యార్థుల చదువు, ప్రవర్తన, జీవిత లక్ష్యాలను తీర్చిదిద్దడంలో సహాయపడతాయనీ విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం విశ్వశాంతి లో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు జరిగాయి. క్రీస్తు ఖ్యాతిని గుర్తు చేసే గీతాలకు నృత్యాలు చేశారు. కేకు కట్ చేసి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఈ బోధనలు అలవర్చుకుంటే విద్యార్థులు స్నేహితులతో, ఉపాధ్యాయులతో సౌహార్దంగా ఉండడం నేర్చుకుంటారు. ప్రేమ, దయ, సేవాభావం, క్షమ గుణం వలన కోపం, ద్వేషం తగ్గి మంచి మనసు కలుగుతుందన్నారు. విద్యార్థులు అహంకారం లేకుండా వినయం, సహాయం చేయడం, ఆత్మవిశ్వాసం, ధైర్యం, సహనం, క్రమశిక్షణ, ఇతరులను గౌరవించడం అలవర్చుకోవాలని సూచించారు. మంచి జీవన మార్గం, మంచి ఆలోచనలు అలవరచుకున్నవారు మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు. యేసు బోధనలు విద్యార్థుల్లోమంచి వ్యక్తిత్వం, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసం పెంచి, వారిని విజయవంతమైన, మానవత్వం గల వ్యక్తులుగా తయారు చేస్థాయని పేర్కొన్నారు. యేసు క్రీస్తు ప్రపంచానికి ప్రేమ, శాంతి, క్షమ అనే గొప్ప విలువలను బోధించారు. "ప్రేమించండి ? సేవ చేయండి ? క్షమించండి" అన్నది ఆయన జీవిత సందేశం అన్నారు. యేసు బోధించిన ప్రేమ వల్ల మనం ఇతరులను గౌరవించడం నేర్చుకుంటాం. క్షమ వల్ల కోపం, ద్వేషం దూరమవుతాయి. నిజాయితీ వల్ల మన జీవితం వెలుగొందుతుందన్నారు. క్రిస్మస్ ట్రీ, కేక్, స్టార్ ప్రాధాన్యతలను వివరించారు.

## నీలాద్రి ఆలయంలో కోనేటి అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు



**అక్షర కలం/ సత్తుపల్లి**

పెనుబల్లి మండలంలో గల నీలాద్రి ఆలయంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతుల సహకారం తో నీలాద్రి గుడి లో కోనేటి పునః నిర్మాణం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన.....సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి, మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. నీలాద్రి గుడిలో స్వామి వారి పూజా కార్యక్రమం లో పాల్గొన్న...ఎమ్మెల్యే డాక్టర్ మట్టా దంపతులు..అనంతరం నీలాద్రి అటవీ ప్రాంతం లో కోతులు మూగ జీవాలకు ఆహారం అందించారు. అనంతరంశ్రీనివాస పురం గ్రామం లో ప్రభుత్వ పాఠశాల ను సందర్శించారు.

# మీ డబ్బు - మీ హక్కు కార్యక్రమం ద్వారా క్లెయిమ్ చేయని సొమ్మును తిరిగి పొందవచ్చు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24:**





మీ డబ్బు - మీ హక్కు కార్యక్రమం ద్వారా బ్యాంకులు, భీమా సంస్థలు, పోస్ట్ ఆఫీసులలో ఖాతాలు కలిగి క్లెయిమ్ చేయని సొమ్మును తిరిగి పొందేందుకు అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం చేతన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం అపర్ణ రెడ్డి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ప్రశాంత్, ఎడిసిసి ఏజీఎం రవి కిషోర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ కిరణ్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ అధికారి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి లతో కలిసి ఆర్థిక రంగంలో క్లెయిమ్ చేయని ఆస్తులను సమర్థవంతంగా, త్వరగా పరిష్కరించేందుకు నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 10 సంవత్సరాలు దాటి ఖాతాలలో నిలువ ఉండి వినియోగించని నగదు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు చెందిన డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ లో జమ చేయడం జరుగుతుందని, ఇట్టి క్లెయిమ్ చేయని నగదుకు సంబంధించి ఎవరైనా సంబంధిత బ్యాంకులో కెవైసి డాక్యుమెంట్, ఇతర సంబంధిత ధ్రువపత్రాలు సమర్పించడం ద్వారా నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు. అన్ క్లెయిమ్ నగదు సంబంధిత వివరాలను బ్యాంకుకు వెళ్లి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఉద్గం పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. ఈ విషయమై గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, ఆర్థిక అక్షరాస్యత ద్వారా వయోజనులకు అవగాహన కల్పించి విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్లలో అవాంఛిత లింకుల ద్వారా సైబర్ మోసానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఓటిపి ఎవరికీ చెప్పవద్దని, అత్యాశ, అమాయకత్వం ద్వారానే డబ్బులు నష్టపోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 475 ఖాతాలకు సంబంధించి 2 కోట్ల 88 లక్షల రూపాయల క్లెయిమ్ సొమ్మును సెటిల్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లాలోని కొన్ని అన్ క్లెయిమ్ ఖాతాల నుంచి సెటిల్ అయిన ఖాతాలకు సంబంధించిన చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యాలయ పని వేళల్లో మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తించిన చివ్వేంల పి హెచ్ సి సి హెచ్ ఓ ఏ. వెంకటేశ్వర్లు సస్పెండ్

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**అక్షర కలం సూర్యాపేట**

కార్యాలయ పని వేళల్లో మద్యం సేవించడమే కాకుండా, మహిళ ఆరోగ్య కార్యకర్త ,మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినందుకు గాను, సూర్యపేట జిల్లా, చివ్వేంల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏ. వెంకటేశ్వర్లను తక్షణమే విధులనుండి సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి. వెంకటరమణను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి.వెంకట రమణ చివ్వేంల సిహెచ్ఓ వెంకటేశ్వర్లును తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు బుధవారం తెలిపారు. చివ్వేంల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ ఓ గా విధులు నిర్వహిస్తున్న ఏ. వెంకటేశ్వర్లు బుధవారం ఇదే మండలం గుంపుల తిరుమలగిరి ఆరోగ్య ఉప కేంద్రంలో కార్యాలయ విధుల సమయంలో మద్యం సేవించి మహిళా ఆరోగ్య కార్యకర్తతో పాటు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినందున జిల్లా కలెక్టర్ అనుమతితో విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు .ఈ సంఘటనపై శాఖా పరమైన విచారణ నిర్వహించి తదుపరి చర్యలు తీసుకొనున్నట్లు ఆయన వెల్లడించారు.

# పుట్టిన ప్రతి ఆడబిడ్డకు 5000

**అక్షర కలం నాంపల్లి**



నాంపల్లి మండలం నేమిళ్లగూడెం గ్రామ నూతన సర్పంచ్ ఏరెడ్ల నారాయణరెడ్డి తన సొంత ఖర్చులతో పుట్టిన ప్రతి ఆడబిడ్డకు రూ. 5000 ఇస్తానని ప్రజల సమక్షంలో హామీ ఇచ్చారు. ఆడబిడ్డ పుట్టిందని ఎవరు ఇబ్బంది పడకుండా, మహాలక్ష్మి లాంటి కూతురు పుట్టిందని గర్వంగా చెప్పుకోవాలని అన్నారు. ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నేటి యువత మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని సూచించారు.

# మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు...

**అక్షర కలం నాంపల్లి**

నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామ నివాసి వట్టికోటి ప్రశాంత్ బుధవారం తన వరి వరి పొలానిక్ కావలసిన యూరియాను మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం వద్ద తొమ్మిది బస్తాలు కొనుగోలు చేశారు. ఒక యూరియా బస్తా పై అగ్రోస్ రైతు సేవ కేంద్రం రూ.14 అధికంగా వసూలు చేశారని నాంపల్లి మండల వ్యవసాయ అధికారి బండారు శివకు ఫిర్యాదు చేశారు. రైతు తెలిపిన వివరాల ప్రకారం ప్రభుత్వ ఖరీదు ప్రకారం యూరియా బస్తా ఖరీదు రూ.266 బిల్లుపై వేసి ఇచ్చారు. కానీ షాప్ యజమాని ఒక్క యూరియా బస్తా పై 14 రూపాయలు అనగా 280 రూపాయలు మొత్తం 2520 వసూలు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధిక రేట్లు వసూలు చేస్తున్న ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం పై తగు చర్యలు తీసుకోవాలని ఏవో కు వెల్లడించారు.

## పశు పోషణ రైతులకు నులి పురుగుల మందుల పంపిణీ

**అక్షర కలం : చిట్యాల (డిసెంబర్ 24)**

పశువులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నులి పురుగుల నివారణ మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని ఉన్న పెద్ద కాపర్తి, సుంకేనపల్లి, వెలిమినేడు గ్రామాల సర్పంచ లు ఆయా గ్రామాలలో పసుపు పోషణ చేస్తున్న రైతులకు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున బుధవారం రోజున మూగ జీవాలకు ఉచితంగా అందిస్తున్న నులి పురుగు నివారణ మందులను ఆ గ్రామాల సర్పంచ్ లు పశు పోషణ చేస్తున్న రైతులకు అందజేశారు. గ్రామంలోని ప్రతి మూగ జీవికి నులి పురుగు నివారణ మాత్రలను అందించడం జరుగుతుందని , తెలిపారు. నులి పురుగు నివారణ వల్ల జీవాలు ఆరోగ్యంగా ఉండడం తో పాటు బరువు పెరుగుతాయని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, సుంకేనపల్లి సర్పంచ్ ఆవల సునీత యాదయ్య, వెలిమినేడు సర్పంచ్, బొంతల చంద్రారెడ్డి వెటర్నరీ వైద్యులు శ్రీనివాస్, అంతటి నరసింహ, బాత్క శంకరయ్య, బట్టు నరసింహ, ఆవుల శంకరయ్య, ఆవుల చిన్న అయిలయ్య, ఆవుల లింగస్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..



# అతడసామాన్యుడు

## టుబాకో కంట్రోల్ "హీరో".!

## సివిల్ సప్లైస్ డిటి మాచన రఘునందన్

**అక్షరకలం చండూరు**

అతను.."చరిత్ర సృష్టిస్తా.!"అనుకోలేదు. కానీఅతని నిస్వార్థ సేవ, అలుపెరుగని కృషి,పట్టుదల పొగాకు పై పోరాటం తో..జాతీయ స్థాయిలో అత్యున్నత "హీరో" అవార్డు కు ఎంపిక అయ్యేలా దోహదపడ్డాయి."సార్ నో స్మోకింగ్ ప్లీజ్.!" అని 22 ఏళ్లుగా..చేస్తూనే ఉన్న ప్రార్థన కు యావత్ భారతం అవాక్కయింది. ఇలాంటి వారూ..ఉన్నారా.! అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల అనుభవం ఉన్న వైద్యులు..రఘునందన్ గురించి ఉటంకిస్తూ..మేము రోగి కి చికిత్స చేస్తున్నాం. "మాచన" మాత్రం సమాజానికి చికిత్స చేస్తున్నారని శ్లాఘించారు. మిస్టర్ మాచన రఘునందన్ ద టుబాకో కంట్రోల్ "హీరో" అని పేర్కొన్నారు. ---హీరో ఎలా అయ్యారు...ఓ వ్యక్తి హీరో ఎలా అయ్యారు. అందుకు దారి తీసిన పరిస్థితులు ఏంటి.? అని పలువురు వైద్య నిపుణుల బృందం పరిశీలించి, టుబాకో కంట్రోల్ హీరో అవార్డు ప్రదానం చేశారు. దేశవ్యాప్తంగా ఎంపికైన బహు కొద్ది మంది లో ఒకే ఒక్కడు గా నిలిచాడు. రఘునందన్ పొగాకు నియంత్రణ గురించి చేసిన కృషి గురించి, టుబాకో కంట్రోల్ హీరో గా ఎంపిక కు ఎంతో సమయాన్ని వెచ్చించించారు. అంత ఆషా మాషి గా ఈ ప్రక్రియ జరగలేదు. ఓ వ్యక్తి కృషిఎక్స్ట్రానరీ. అసాధారణం. ఓ సామాన్యుడు, అసామాన్య కృషి భారత టుబాకో కంట్రోల్ లో హిస్టరీ సృష్టించింది. రఘునందన్ ను తన కష్టంతో చరిత్రలో నిలిచేలా చేసింది. నిశ్శబ్దంగా,ఎటువంటి హడావుడి లేకుండా సమాజానికి సేవ చేసే నిజమైన హీరోలు ఇలా ఉంటారు అని చాటి చెప్పింది. అరుదైన వ్యక్తిత్వం తో.. ధూమపానం, పొగాకు నియంత్రణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి మాచన రఘునందన్. ఒక ఉద్యోగి గా..డిప్యూటీ తాసిల్దార్గా నౌకరీ చేస్తున్న వ్యక్తి విలాసవంతమైన జీవితాన్ని కాదని, సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించడం దేశ చరిత్ర లో నే ప్రథమం. ఒక అసాధారణ నాయకుడు రఘునందన్. వైద్య వృత్తికి సంబంధం లేకపోయినా, పొగాకు నియంత్రణ కోసం 22 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా పోరాడుతున్న ఆయన కృషిని అంతర్జాతీయ వేదిక రిసోర్స్ సెంటర్ ఫర్ టొబాకో కంట్రోల్ (ఆర్ సి టి సి)గుర్తించి, ఆయనకు దేశం లో పొగాకు నియంత్రణ లో నే అత్యున్నత స్థాయి గౌరవం ఇచ్చింది. "హీరో" అవార్డును ప్రదానం చేసింది. ఇది కేవలం ఒక వ్యక్తికి లభించిన గౌరవం కాదు, ఇది నిస్వార్థ సేవకు, అంకితభావానికి, మరియు సమాజం పట్ల ఉన్న బాధ్యతకు లభించిన గుర్తింపు. సాధారణంగా, ఈ అవార్డు వైద్యులకు మాత్రమే లభిస్తుంది. కానీ, రఘునందన్ తన నిస్వార్థ సేవతో, ఈ సంప్రదాయాన్ని బద్దలు కొట్టారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 15 మంది లో "మాచన" మాత్రమే వైద్యేతరుడు, దక్షిణాది రాష్ట్రాల నుంచి ఎంపికైన ఏకైక వ్యక్తి. మాచన రఘునందన్ అనే పేరు ఇకపై ఒక అధికారి పేరు మాత్రమే కాదు, పొగాకు మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడిన ఒక విప్లవ వీరుడి పేరు. ఆయన పొందిన "హీరో" అవార్డు కేవలం ఒక బహుమతి కాదు, నిస్వార్థ సేవకు లభించిన కిరీటం. ఆయన జీవితం, రేపటి తరం కోసం ఒక ఆదర్శం, ప్రేరణ. రఘునందన్ సృష్టించిన ఈ "నిశ్శబ్ద విప్లవం" భవిష్యత్ తరాలకు ఒక ప్రేరణగా నిలుస్తుంది. ఆయన చేసిన సేవలు, మన చుట్టూ ఉన్న సమాజాన్ని మంచిగా మార్చడానికి మనలో ప్రతి ఒక్కరూ ఎలా కృషి చేయాలో తెలియజేస్తాయి. రఘునందన్ వంటి నిజమైన హీరోలు సమాజంలో ఉన్నంత కాలం, ఆశ, స్ఫూర్తి ఎప్పటికీ సజీవంగా ఉంటాయి. ఆయన కృషికి, అంకితభావానికి మనం ఎంత ప్రశంసించినా తక్కువే.






## ఆత్మకూర్ మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులుగా ఉపేందర్ రెడ్డి

ఆత్మకూర్ ( ఎం)అక్షర కలం



ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదేశానుసారం ఆత్మకూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మండలంలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సమావేశమై ఫోరమ్ అధ్యక్షులుగా సర్వపల్లి సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాను సారం పనిచేస్తూ రాబోయే కాలంలో సర్పంచ్ ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలిగొండ తొర్రూరు క్రాస్ రోడ్డు లో శ్రీ కృష్ణ బెంగళూరు బేకరీ ప్రారంభం




వలిగొండ అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో తొర్రూరు క్రాస్ రోడ్ చౌరస్తా నూతనంగా శ్రీ కృష్ణ బెంగళూరు బేకరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి నాయకులు సిఎన్ రెడ్డి వలిగొండ సర్పంచ్ వెంకట్ పాపిరెడ్డి, వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్, వలిగొండ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి నూతన బేకరిని ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. శ్రీకృష్ణ బేకరీ యజమాని రమేష్ వలిగొండ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు దంతూరి అరుణ్ కుమార్, బత్తిని నగేష్, బల్గూరి నరేష్ రెడ్డి, సుంకి మహేందర్, పల్లెర్ల లక్ష్మయ్య కాసుల వెంకన్న, అయ్యప్ప ఎల్లంకి మురళి గురు స్వామి, వలిగొండ మైనార్టీ నాయకులు ఫజల్ తదితరులు పాల్గొని బేకరీ, ప్రారంభోత్సవం చేయడం జరిగింది.

## నూతన సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి నీ సన్మానించిన మాజీ మంత్రి హరీష్ రావు



ఆత్మకూరు (ఎం) అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల పరిధిలోని లింగరాజుపల్లి గ్రామం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డిని మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కండువా కప్పి సన్మానం చేశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24:

ప్రభుత్వ విద్యా సంస్థలలో అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు చేసిన అల్లికలు, కళాకృతులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని, ఏకాగ్రతతో చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# నాణ్యమైన మానవ వనరులతో రాష్ట్ర అభివృద్ధి...

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
మంచి ఆహారం, మెరుగైన విద్య ప్రతి విద్యార్థికి అందించాలి
గురుకులాలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు చేయాలి
ఇందిరా గిరి జల వికాసం క్రింద ప్రతిపాదనలు తయారు చేయాలి
ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు
జిల్లాలో విద్య, సంక్షేమం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన డిప్యూటీ సీఎం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





నాణ్యమైన మానవ వనరులతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి మధిర నియోజకవర్గ పరిధిలో చేపట్టిన 3 మోడల్ పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలలను అభివృద్ధి చేయడంలో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే మరొక పాఠశాలను వెంటనే ఎంపిక చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఆంగ్లం, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో అత్యున్నతమైన బోధన చేసే టీచర్లను గుర్తించి వారి ద్వారా ఆన్ లైన్ పద్ధతిలో 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు వచ్చే విద్యాసంవత్సరం నాటికి అందుబాటు లోకి తీసుకుని రావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. జనవరి 15 లోపు ఇంటర్ విద్యా సంస్థల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, జిల్లాలో నూతనంగా మంజూరైన 5 జూనియర్ కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గురుకులాలకు సంబంధించి డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం రెగ్యులర్ గా విడుదల చేస్తుందని, పిల్లలకు నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. గురుకులాలో ఉన్న పిల్లలను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నెలకు ఒకసారి విజిట్ చేసి విద్యార్థులకు హెల్త్ కార్డు తయారు చేయాలని అన్నారు. పిల్లలు కొంచెం అనారోగ్యం బారిన పడిన వెంటనే అవసరమైన చికిత్స అందించాలని ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. గురుకులాల సందర్శన సందర్భంగా జిల్లా అధికారులు బోధన పద్ధతులు, నాణ్యమైన ఆహారం, రన్నింగ్ వాటర్, పరిసరాల పరిశుభ్రత, పిల్లల ఆరోగ్యం, అక్కడ



అవసరమైన సౌకర్యాల కల్పనకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి రిపోర్ట్ అందించాలని అన్నారు. భవిష్యత్తు లో సంక్షేమ హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, అక్కడ ఏమైనా తప్పుడు రిపోర్టులు అందించినట్లు తెలిస్తే పరిశీలించిన జిల్లా అధికారులపై కూడా చర్యలు తీసుకుంటానని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఆన్ లైన్ పద్ధతిలో స్పెషల్ క్లాస్ తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. గురుకులాలను వీలైనంత వరకు సొంత భవనాలలో నడపాలని, అవసరమైన చోట నూతన హాస్టల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పిల్లలకు నాణ్యమైన ఆహారం, మంచి నైపుణ్యాలు, నాణ్యమైన సౌకర్యాలు, ఆరోగ్యం, విద్య చిన్నతనం నుండి అందిస్తే మన రాష్ట్రానికి మంచి సంపద సృష్టించే మానవ వనరులు తయారు అవుతారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలను రెన్యువల్ చేసే సమయంలో ప్రభుత్వ నిబంధనలను చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి రెన్యువల్ చేసిన విద్యాశాఖ అధికారిపై చర్యలు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి హాస్టల్స్ కు ప్రతి 3 నెలలకు ఒకసారి బిల్స్ చెల్లించడం జరుగుతుందని, దీనికి సంబంధించి అవసరమైన డాక్యుమెంటేషన్ ఎప్పటి కప్పుడు సిద్ధం చేయాలని అన్నారు. ఇందిరా గిరి జల వికాసం క్రింద పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు సోలార్ పంపు సెట్, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని, ప్రభుత్వ కార్యాలయాల పైన తప్పనిసరిగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు పథకాలు చివరి లబ్ధిదారుల వరకు చేరుకునేలా అధికారులు పని చేయాలని అన్నారు. ప్రజా సంక్షేమమే



అజెండాగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేందుకు విద్యుత్, వ్యవసాయం, విద్య, వైద్యం ఇతర రంగాలలో చేపట్టే పనులు అమలులో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అసెంబ్లీలోనే సభ్యులకు ఎఫ్.ఆర్.ఎస్. అమలు చేస్తుందని, అదే విధంగా జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు నమోదు చేయాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు జవాబుదారీతనంతో పని చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యా, సంక్షేమ కార్యక్రమాల అమలుపై డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో లక్షా 73 వేల మంది పిల్లలు చదువుతున్నారని, ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా టీచర్ల, విద్యార్థుల హాజరు నమోదులో ఖమ్మం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉందని అన్నారు. యూ.ఐ.డి.సి లో పాఠశాలల వివరాలు అప్ డేట్ చేయడంలో ఖమ్మం జిల్లా 100 శాతం పని చేస్తుందని అన్నారు. డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా కేటాయించిన 7.18 కోట్ల నుంచి నాగులవంచ, మహాదేవపురం, బరిగండ్ల పాడు 3 పాఠశాలల అభివృద్ధి కొరకు చర్యలు చేపట్టామని అన్నారు. ఫొనెటిక్స్ ద్వారా రీడింగ్ స్కిల్స్ విద్యార్థులలో పెంచేందుకు ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం చేపట్టామని, దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా సంస్థలో అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం 2 కోట్ల 96 లక్షల మంజూరు చేసిందని, వీటిని మార్చి 2026 లోపు పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఏటీసీ నిర్మాణం పూర్తి చేసుకున్నామని, మధిర, సత్తుపల్లి ఏటిసి మంజూరు కావడం జరిగిందని, పాలేరు, వైరా నియోజకవర్గాలకు సంబంధించిన ఏటీసి కేంద్రంకు ప్రభుత్వ పరిపాలన అనుమతులు రావాల్సి ఉందని కలెక్టర్ తెలిపారు. గురుకులాలు, ప్రభుత్వ విద్యాలయాలను తనిఖీ నిర్వహిస్తూ ఆహార నాణ్యత, పరిసరాల పరిశుభ్రత మొదలగు అంశాలను పరిశీలించి ప్రతి వారం రివ్యూ చేసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో సంక్షేమ శాఖ ద్వారా నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఫౌండేషన్ కోర్సు వల్ల అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఐటిడిఏ పిఓ బి. రాహుల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన, సమర్థవంతంగా వినియోగదారుల కేసులు సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలి...

### జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు

అక్షరకలం సూర్యాపేట

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని సమావేశం మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో



ఏర్పాటుచేసిన జాతీయ వినియోగదారుల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు విచ్చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూవినియోగదారుల



చట్టం 1986 లో ఏర్పడినదని ఈ చట్టం ద్వారా వినియోగదారుడు ఏదైనా వస్తువు కొని మోసపోయినట్లయితే దానికి పరిహారం కోసం వినియోగదారుల ఫోరం ను ఆశ్రయించవచ్చు అని, వినియోగదారుడు మార్కెట్లో కొనుగోలు చేయునప్పుడు కనీస అవగాహన కలిగి ఉండాలని, ఏది మంచో ఏది చెడో గ్రహించాలని, వ్యాపారులు తమ లాభార్జన కోసం తప్పుడు ప్రకటనలు, ఆఫర్లు ప్రకటిస్తారని వాటిని చూసి అత్యాశకు పోయి వినియోగదారులు మోసపోవద్దని, ప్రస్తుతం డిజిటల్, ఆన్లైన్ నేరాలు పెరిగిపోయాయని వాటి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని వినియోగదారుడు మోసపోయినట్లయితే వినియోగదారుల ఫోరమును ఆశ్రయించి సత్వర న్యాయం పొందవలసిందిగా అదనపు కలెక్టర్ అన్నారు. డి సి ఐ సి కమిషన్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినియోగదారులు నేరుగా కేసును ధఖలు చేయవచ్చును. వినియోగదారులు నష్టపోయినపుడు వినియోగదారుల రక్షణ చట్టం – 2019 ప్రకారం వినియోగదారులు నేరుగా ఫోరం లో కేసు ఫైల్ చేసినట్లైతే తప్పకుండ వినియోగదారునికి న్యాయము కల్పించి నష్ట పరిహారము ఇప్పించగలనని కావున పరిమిత సమయములోపు కేసు ఫైల్ చేయవలసిందిగా తెల్పినారు. సివిల్ సప్లయ్ జిల్లా అధికారి మోహన్ బాబు మాట్లాడుతూ ఈ చట్టము గురించి వినియోగదారుల సంఘాల వారు విరివిగా అవగాహన కల్పించవలసినదిగా వినియోగదారునికి హక్కులతో పాటు ప్రశ్నిచే తత్వం ఎక్కువగా ఉండాలి. డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్త వహించి మోసపోకుండా డిజిటల్ సేవలను ఉపయోగించుకొనవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో జయప్రకాశ్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, సివిల్ సప్లై మేనేజర్ రాము, డ్రగ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్, కమిషన్ సభ్యులు ప్రేమ్ సాగర్, జిల్లాలోని గ్యాస్ డీలర్లు, రేషన్ షాప్ డీలర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బుడ్డె గాని తాండ సర్పంచ్ గా బాలు రాథోడ్, ప్రమాణ స్వీకారం,: -

ఘనంగా సన్మానించిన గ్రామ ప్రజలు





(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,24)

నారాయణపేట జిల్లా, మరికల్ మండల కేంద్రంలోని బుడ్డగాని తండాలో, బుధవారం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, బాలు రాథోడ్ మాట్లాడుతూ, బుడ్డగాని తాండ గ్రామ సమస్యలను తన దృష్టికి తీసుకొని వచ్చి ప్రతి ఒక్కరి సహకారంతో కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లే దిశగా ప్రయత్నం చేస్తానని, తనకు ఇంతటి భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్.. జమున రాణి, మాట్లాడుతూ గ్రామ వార్డు సభ్యులు తనపై పూర్తి నమ్మకంతో ఉపసర్పంచ్ పదవికి అంగీకరించి తీర్మానించినందుకు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో సర్పంచ్గా ఉప సర్పంచ్ గా నేడు బాధ్యతలు స్వీకరిస్తూ, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పద్య నాయక్, పాల్య, మోహన్ నాయక్, లచ్చా నాయక్, విజయమ్మ, చౌహన్, మన్నెమ్మ, లక్ష్మణ్ నాయక్, కరుణమ్మ, గ్రామస్తులు జయరాం నాయక్, రాజు నాయక్ ,భాగ్య నాయక్, కిషన్ నాయక్ ,రామ్ సింగ్ నాయక్, పాండు నాయక్ ,రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలి

నష్టాలపై అర్థమయ్యేలా వివరించాలి

స్థానిక ఇన్స్పెక్టర్, ప్రధానోపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించాలి

సంక్షేమ శాఖల రీజినల్ కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

విద్యార్థులు గాంజా వంటి మత్తుపదార్థాల బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మత్తుమందుల నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బాలుర రెసిడెన్షియల్ పాఠశాలల్లో గాంజా వంటి మత్తు పదార్థాలను విద్యార్థులు వినియోగించకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని, ఇందుకుగాను పోలీస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో షెడ్యూల్ ని రూపొందించి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆయా సొసైటీలకు సంబంధించిన విద్యా సంస్థల్లో మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, మండల వారీగా ఒక షెడ్యూల్ తయారుచేసి స్థానిక ఇన్స్పెక్టర్, ప్రధానోపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంబంధిత సంక్షేమ శాఖల రీజినల్ కోఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. నార్కెట్పల్లి సమీపంలో ఉన్న కామినేని ఆసుపత్రిలోని డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాసులు ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జనవరి 26 న పాఠశాల విద్యార్థులతో మత్తు పదార్థాల నివారణ పై ప్రత్యేకంగా రూపకం ప్రదర్శించే విధంగా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. అలాగే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలల్లో మత్తు పదార్థాలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, జిల్లాలో పాఠశాలల్లో మత్తు పదార్థాలపై నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో కళాజాత బృందాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. అలాగే ఆయా పాఠశాల్లో నిర్వహించే కార్యక్రమాలు విద్యార్థులను ఆకట్టుకునే విధంగా నిర్వహించాలని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, గిరిజన,సాంఘిక, బిసి సంక్షేమ శాఖల అధికారులు చత్రు నాయక్, శశికళ, సంధ్య, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, మాట్లాడారు.

## గుడిగండ్ల గ్రామం నుండి మంత్రోనిపల్లి గ్రామం వరకు బీటి రోడ్డు వేయించాలి



:(అక్షర కలం,నారాయణపేట, జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 24, )

నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం లోని గుడిగండ్ల గ్రామం నుండి మంత్రోని పల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు పనులను చేపట్టాలని గ్రామస్తులు కట్టప్ప, తిమ్మయ్య, మంత్రి వాకిటి శ్రీహరిని, కోరారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుడిగండ్ల గ్రామం నుండి మా గ్రామానికి రహదారి వేయడం పట్ల సౌకర్యంగా ఉంటుందని వారు అధికారుల ను కోరారు. హైదరాబాద్, మహబూబ్నగర్, రాయచూర్, నుండి వచ్చే ప్రజలకు రాత్రి సమయంలో గ్రామానికి వచ్చే గ్రామస్తులకు గుడిగండ్ల గ్రామం నుండి మంత్రోనిపల్లి గ్రామం వరకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉంటుందని వారు వివరించారు. రాష్ట్ర మంత్రివర్యులు స్పందించి బిటిరోడ్డు పనులను పూర్తి చేయాలని గ్రామస్తులు కోరారు .ఈ సమావేశంలో సి. రమేష్ ,అంజప్ప ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనసును గెలుచుకున్న పల్లె నాయకులు

సంగారెడ్డి ప్రతినిధి, అక్షర కలం..

సదాశివపేట మండలంలోని ఆరూర్, వెంకటాపూర్, సూరారం గ్రామాల నూతన సర్పంచులు తమ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తమ తమ గ్రామాల ప్రజల మనసును గెలుచుకొని సర్పంచ్ గా విధినిర్వహణలోకి అడుగు పెట్టారు. ఆరూర్ గ్రామ సర్పంచ్ గా లావణ్య, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ గా శ్రీనివాస్, సూరారం గ్రామ సర్పంచ్ గా మకుదుం పటేల్ తమ తమ గ్రామాల్లోని భారీ జన సందోహం మధ్య సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయాల్లో పండగ వాతావరణం లో గ్రామంలోని ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ ఉపసర్పంచులు వార్డు మెంబర్లు, తమ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచులు తమ గ్రామ అభివృద్ధికై కట్టుబడి ఉన్నామని వచ్చే ఐదేళ్లలో తమ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావడంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతామని ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తీర్చేందుకు శాయశక్తుల కృషి చేస్తామని వారు అన్నారు.





## కల్తీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

యాదాద్రి లో ఘనంగా జాతీయ వినియోగదారుల దినోత్సవం

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదాద్రిభువనగిరి అక్షరకలం

కల్తీ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు. బుధవారం యాదాద్రి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, రక్షణ, కల్తీవస్తువులను అధిగమించడానికి చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. విద్యావంతులకే కాక సామాన్యులకు కూడా సరైన న్యాయం జరిగినప్పుడే వినియోగదారుల దినోత్సవానికి సార్ధకత అని ఆయన అన్నారు. నాణ్యమైన వస్తువు సేవలను పొందడం ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని అన్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో ఉండే రైతులకు నాణ్యమైన విత్తనాలు అందే విధంగా వినియోగదారుల హక్కుల సంఘాలు, రైతులకు అండగా నిలబడి సేవలందించాలని కోరారు. నిత్య జీవితంలో ఆహారం, మెడిసిన్ ఒక భాగం కాబట్టి కఠినమైన శిక్షలు ఉంటేనే న్యాయం జరుగుతుందన్నారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారి సమాజంలో కల్తీ లేని సమాజం కోసం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో హాస్పిటల్స్, మెడికల్ షాపులు, ఎరువుల షాపులు, హోటల్స్ , హాస్టల్స్, తదితర షాపులలో సంబంధిత అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లకు అవగాహన కల్పించి ఫర్టిలైజర్స్, తదితర షాపులను తనిఖీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో జిల్లా యంత్రాంగం విస్తృతంగా తనిఖీలు చేపట్టనున్నారని కల్తీ లేని సమాజానికి శ్రీకారం చుట్టాలన్నారు. వచ్చే నెలలో సంబంధిత ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామం నుండి జిల్లా స్థాయి వరకు తనిఖీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ వినియోగదారులు ఏదైనా వస్తువు కొనుగోలు చేసేటప్పుడు బిల్లు తీసుకోవాలని, తద్వారా తమ హక్కులను






పరిరక్షించుకోవచ్చని సూచించారు. వినియోగదారులకు అందుబాటులో ఉన్న సేవల గురించి కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి హరికృష్ణ, ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, జిల్లా మెట్రాలిజీ అధికారి వెంకటేశ్వర్లు, వినియోగదారుల ఫోరం సభ్యులు,స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కొడారి వెంకటేష్, పోచం సోమయ్య, బాలేశ్వర్ , అంజయ్య , రాజయ్య, పడాల శ్రీనివాస్, చంద్రశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి కింద బిటి రోడ్డు మరమ్మత్తు పనులు చేయించండి,:

బుడ్డగాని తండా గ్రామ ప్రజల ఆవేదన

;(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్,24)



గుడిగండ్ల, గేటు నుండి బుడ్డగానితాండకు, వెళ్లే రహదారి బీటీ రోడ్డు. వేసినటువంటి రోడ్డు మధ్య భాగంలో రైల్వే బ్రిడ్జ్ దగ్గర సుమారు ఒక కిలోమీటర్, రోడ్డు పరిస్థితి దారుణంగా తయారైందని, గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం వస్తే ఆ బ్రిడ్జ్ కింద మోకాల మటుకు నీళ్లు ఆగుతాయని వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటుందని ఎనక స్త్రీలను కూర్చోబెట్టుకొని వెళుతుంటే వాహనాలు స్లిప్పే కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



గతంలో ఎన్నికల్లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రివర్యులు బ్రిడ్జి కింద రోడ్డును మరమ్మతు చేయించి ప్రజలకు సౌకర్యవంతంగా చేస్తానని హామీ ఇచ్చిన ఇంతవరకు అలాగే ఉండిపోయిందని ఇప్పటికైనా తమకు జరుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని త్వరగా పరిష్కరించాలి , బ్రిడ్జి కింద రోడ్డును మరమ్మత్తు చేయాలని గ్రామ ప్రజలు మంత్రివర్యులను కోరుతున్నారు. ఈ క్రమంలో గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## పెన్షన్ బకాయిలు విడుదల చేయాలని నిరసన దీక్ష

రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్

తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ

యాదాద్రి భువనగిరి అక్షరకలం

తెలంగాణ రాష్ట్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల పెన్షన్ బకాయిలు వెంటనే విడుదల డిమాండ్ చేస్తూ బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద తెలంగాణ ప్రభుత్వ ఆల్ పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ మరియు రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి నెల నుండి రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇంత వరకు పెన్షన్ బకాయిలు మంజూరు కాకపోవడం విచారకరమని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతు రావు చొరవ తీసుకుని తెలంగాణ ప్రభుత్వానికి తెలియజేయాలని వారు కోరారు. ఈ నిరసన దీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ హనుమంతు రావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటైర్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, బక్క జడ్సన్, తాడూరి కిష్టయ్యలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చిత్తరంజన్, మంది సోమరాజు, ఉపేంద్ర, ప్రసాద్ రావు, బిక్కు, కృష్ణయ్య, కిషోర్ , శ్రీరాములు, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.





# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు

## జి రాం జీ బిల్లు రద్దు చేయాలి

కార్మిక వర్గం నష్టం కలిగించే నాలుగు లేబర్ కోర్డ్ ఎత్తివేయాలి

రైతు కు నష్టం కలిగించే. నల్ల చట్టాలు రద్దు చేయాలి.

వ్యవసాయ× కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి వెంకట్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్. రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం:కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా డిసెంబర్ 26వ తేదీన వి బి జి రాంజీ బిల్లు రద్దు చేయాలని కోరుతూ జిల్లావ్యాప్తంగా జీవో కాపీలు దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. 2005లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యూపీఏ వన్ ప్రభుత్వం వామపక్ష పార్టీల ఎంపీల మద్దతు వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్త ఉద్యమాల ఫలితంగా చట్టం రావడం జరిగింది దీని కారణంగా దేశంలో కోట్లాదిమంది నిరుపేదలకు వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరికింది దేశంలో ఆర్థిక వ్యవస్థ మరింత పెరిగింది 100 రోజులు పని కల్పించడం జరిగింది దాని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో పేదలకు కూలీలకు కొంత ఆర్థిక ఉపశమనం దొరికింది కానీ నేడు కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ నాయకత్వంలో గ్రామీణ శాఖ మంత్రి శివరాజ్



సింగ్ చౌహాన్ పార్లమెంట్లో పెట్టిన విక్షిత్ భారత్ రోజుగర్ మిషన్ అనే పథకం తీసుకొచ్చి కూలీలకు 60 రోజులు పని దినాలు తగ్గించారు 90 శాతం కేంద్ర బడ్జెట్ కేటాయించాలి కానీ 60% కేంద్రం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని రాష్ట్రాలపై భారం మోపారు. దీని కారణంగా చట్టం పోయి స్కీమ్ గా వచ్చి ఈ బిల్లు కేంద్ర ప్రభుత్వ దయాదాక్ష నాలా మీదనే ఆధారపడింది దేశంలో 35 కోట్ల మంది ఉన్న వ్యవసాయ కూలీలు ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు ఒకవైపు యంత్రాలు వచ్చి పనుకోల్పోతున్నారు మరోవైపు ఉపాధిచట్టమును షరతులు విధించటం సరైనది కాదని వెంటనే వి బి జి రామ్ జి బిల్లును ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి వెంకట్ సిఐటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రైతు రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరావు ఈరోజు ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన ప్రెస్ మీట్ లో తెలియజేశారు. వి బి జి రామ్ జి బిల్లు రద్దు లేబర్ కోడ్ 4 చట్టాలు రద్దు చేయాలని. రైతు చట్టాలు రద్దు చేయాలని కోరుతూ డిసెంబర్ 26న నిరసన కార్యక్రమాలు జనవరి 8 నుండి 19 వరకు గ్రామ గ్రామాన ప్రచార జాతాలు 19వ తేదీన కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దగ్ధం కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఇంకా ఈ ప్రెస్ మీట్ లో బుర్రి ప్రసాద్ పొన్నం వెంకటేశ్వరరావు కళ్యాణం వెంకటేశ్వరరావు యర్రా శ్రీనివాసరావు మెరుగు సత్యనారాయణ తుమ్మ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపిన ఇల్లందు మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ.

ఇల్లందు / అక్షర కలం



.క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీమణులకు బుధవారం ఒక ప్రకటనలో ఇల్లందు మాజీ శాసనసభ్యులు బానోత్ హరిప్రియ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. దయామయుడు గాను కరుణామయుడు గాను ఆరాధన అందుకునే గొప్ప దైవం క్రీస్తు యేసు అని ఏసుక్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచవ్యాప్తంగా క్రిస్టమస్ పండుగ జరుపుకొని ఎంతో పవిత్రంగా భావిస్తారని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. క్రీస్తు యేసు చూపిన మార్గంలో పయనించే వారు మిగతావారు సైతం ప్రేమ,కరుణ,త్యాగం, శాంతి వంటి లక్షణాలను అలవర్చుకొని సన్మార్గంలో పయనించాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ కోరారు.

## శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ విద్యార్థులకు ఏసుక్రీస్తు జన్మదిన ప్రాము ఖ్యతను, శాంతి సందేశాన్ని తెలియజేశారు. చిన్నారులు శాంతాక్లాజ్, దేవదూతల వేషధా రణలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు పంచుకున్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ కామరాజు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

### జనవరి 18న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేనిప్రజాపక్షం/ ఖమ్మం : భారతదేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతుందని ఎన్డీఏ ప్రభుత్వం ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురి చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. నిన్నటి వరకు స్వదేశ పౌరులపైనే మావోయిస్టుల పేరుతో యుద్ధం చేసిన బిజెపి ఇప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారిని అరెస్టులు చేస్తుందని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో పగడాల మల్లేష్ –అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మతం, కులం పేరుతో దేశ ప్రజలను విభజిస్తూ రాముడి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ దేశాన్ని ఒక సంక్లిష్ట స్థితికి తీసుకెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఆర్థిక వ్యవస్థను బిజెపి విధానాలు తీవ్రంగా దెబ్బతీశాయని పెరుగుతున్న ఆర్థిక అంతరాలు దేశ భవిష్యత్తుకు పెనుముప్పుగా మారనున్నాయని ఆయన తెలిపారు. దేశ సంపదను ప్రైవేటు వ్యక్తులకు దోచిపెడుతున్న బిజెపి అర్బన్ నక్సల్స్ పేరుతో తనను ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురి చేసి జైళ్లలో పెట్టాలని ప్రయత్నిస్తున్న క్రమంలోనే ఇన్నయ్య అరెస్టు జరిగిందన్నారు. ఇటువంటి అరెస్టులను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని కూనంనేని హెచ్చరించారు. బిజెపి అనుకూలురైన సంపన్న వర్గాల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల పట్ల కక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట కార్యాచరణతో ముందుకెళ్తామని కూనంనేని తెలిపారు. పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం డిసెంబర్ 26న వాడ వాడలా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఉత్సహపూరిత వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవాలను జరపడంతో పాటు శతాబ్ది ఉత్సవ సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలన్నారు. –జనవరి 18న ఖమ్మంలో జరిగే చారిత్రిక సభకు ఐదు లక్షల మంది హాజరుకానున్నారని కూనంనేని తెలిపారు. వందేళ్ల పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేసే రీతిలో ఊరూవాడ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామగ్రామానికి, ఇంటింటికి శతాబ్ది ఉత్సవ ముగింపు సమాచారాన్ని చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. 40 దేశాల నుంచి ప్రతినిధులు సౌహార్థ సందేశాలు ఇచ్చేందుకు వస్తున్నారని దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ చారిత్రిక ఉత్సవ బాధ్యతను ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీ స్వీకరించడం –అభినందనీయమని అదే రీతిలో ఏర్పాట్లు జరగాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచిని సత్కరించిన మిత్ర బృందం




అక్షర కలం/ భద్రాచలం

భద్రాచలం గ్రామపంచాయతీ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భద్రాచలంసర్పంచ్ పూనెం కృష్ణ దొర ను మర్యాదపూర్వకంగా కలిసిన పూనెం కృష్ణ దొర మిత్ర బృందం ముందుగా ఆయనకు శాలువ కప్పి బొకే తో సత్కరించడం జరిగింది. భద్రాచలంలో చాలా కాలం తర్వాత భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పదవిని స్వీకరించటం పలు సేవా కార్యక్రమాలలో మంచి పేరు ఉన్న పూనెం కృష్ణ దొర, భద్రాచలం సర్పంచ్ ఎన్నికలలో ఘనవిజయం సాధించటం భద్రాచలానికి గర్వకారణం అని సామాన్యుడిగా సేవలు అందించడం కాకుండా తను సర్పంచ్ పదవితో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాలని పూనెం కృష్ణ దొర మిత్ర బృందం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల మురళి, రేగుముడి. వెంకటేశ్వర్లు(వెంకట్), ఎండి బాబాజీ, విజయ్, శ్రీను, పాల్గొన్నారు.

## అడ్డగోలుగా తవ్వుతున్న సిసి రోడ్లు- సి పి ఎం ..

అక్షర కలం/భద్రాచలం

ఎయిర్టెల్ కంపెనీ ఇంటర్నెట్ కేబుల్ ను అండర్ గ్రౌండ్ నుండి వేసేందుకు సీసీ రోడ్లు అక్రమంగా తవ్వడాన్ని సిపిఎం ఆధ్వర్యంలో ఇరవై వ వార్డులోని ఎంపీ కాలనీ ప్రజలు అడ్డుకోవడం జరిగింది. అడ్డగోలుగా సిసి రోడ్లు పగలగొట్టడం తోపాటు మిషన్ భగీరథ పైపులైన్లు కూడా డ్యామేజ్ అవుతున్న పరిస్థితిని గమనించిన సిపిఎం నాయకులు స్థానిక ప్రజలు పనులను అడ్డుకొని గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావుకు, మరియు సర్పంచ్ పూనె కృష్ణ కు తెలియపరచడం జరిగింది.



సర్పంచ్ పూనెం. కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకోవడంతో సర్పంచుకు సిపిఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది. సర్పంచ్ పూనెం.కృష్ణ సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి తక్షణమే పనులు నిలుపుదల చేయాలని తవ్విన గోతులు పూడ్చి, పగలగొట్టిన సిసి రోడ్డును పకడ్బందీగా నిర్మించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, సిపిఎం వార్డ్ మెంబర్ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, లు మాట్లాడుతూ అడ్డగోలుగా సిసి రోడ్లు పగలగొట్టి కేబుల్ వైర్లు వేయటానికి పర్మిషన్లు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. అనివార్యంగా ఇలాంటి పనులు చేయవలసిన పరిస్థితి వస్తే సంబంధిత అధికారులు దగ్గర ఉండి ప్రభుత్వ, ప్రజల ప్రాపర్టీకి నష్టం జరగకుండా పనులు చేయించాలే తప్ప కాంట్రాక్టర్లకు వదిలివేయడానికి వీలులేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాస్, పదిహేడు వ వార్డు జోన్ కన్వీనర్ డి రామకృష్ణ,స్థానిక పార్టీ నాయకులు పుష్పలత, ఎస్.కె నభి, యాకుబీ,సత్య, జి. కోటేశ్వరరావు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## షాద్ నగర్ చౌరస్తా విస్తరణకు ఇంకా ఎంతమంది ప్రాణాలు పోవాలి..?

అధికారులకు ఫిర్యాదు చేసినా చీమకుట్టినట్లైనా లేదు

షాద్ నగర్ మున్సిపల్ కార్యాలయం ముందు బట్టలిప్పి నిరసన వ్యక్తం చేస్తా షాద్ నగర్ చౌరస్తా విస్తరణ చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తా

పట్టణానికి చెందిన యువకుడు ఆర్.ఎన్ రాము వినూత్న నిరసన

ప్లకార్డులతో చౌరస్తాపై ఆర్.ఎన్ రాము ప్రదర్శన,



రంగారెడ్డి జిల్లా షాద్నగర్ :

అక్షర కలం రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు కూత పెట్టు దూరంలో ఉన్న షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో రోడ్డు విస్తరణ పనులు లేక ప్రజల ప్రాణాలు పోతున్నాయని, ఇంకా ఎంతమంది ప్రాణాలు పోతే చౌరస్తాను. విస్తరిస్తారని అధికారులను సూటిగా ప్రశ్నిస్తున్నాడు షాద్ నగర్ పట్టణ పౌరుడు ఆర్.ఎన్ రాము. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో ఆర్.ఎన్ రాము వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. చౌరస్తాను విస్తరణ చేయండి మహాప్రభో, కాపాడండి మా ప్రాణాలను అంటూ ప్లకార్డులను ప్రదర్శించి అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీశాడు. గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోయాయని, ఇటీవల పట్టణానికి చెందిన తండ్రి కూతుర్లు మచ్చేందర్, మైత్రిలు గత జులై 26న నడి చౌరస్తాపై దిక్కులేని చావు చచ్చారని ఇంకా ఎంతోమంది ప్రాణాలు పోయాయని కొంతమందికి క్షతగాత్రులై అంగ వికలాంగులు అయ్యారని ఇంత జరుగుతున్న స్థానిక మున్సిపాలిటీ ఇతర శాఖల అధికారులు ఏమాత్రం ప్రతిస్పందించడం లేదని ఆర్.ఎన్ రాము ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో స్థానిక మున్సిపాలిటీలో అదేవిధంగా ఆర్డీవో కార్యాలయంలో, తాహసిల్దార్ కార్యాలయంలో, అదేవిధంగా మునిసిపల్ రాష్ట్ర కార్యాలయంలో ఉన్నత అధికారికి సైతం లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తను ఆయా కార్యాలయాల్లో ఫిర్యాదు చేసిన సమయంలో చౌరస్తా విస్తరణకు ఇంకా ఎంత సమయం పడుతుంది అని ప్రశ్నిస్తే సరైన సమాధానం రావడం లేదన్నారు . ఆర్ అండ్ బి కార్యాలయంలో అధికారులను ప్రశ్నిస్తే అది మాకు సంబంధం లేదు మున్సిపల్ కార్యాలయంలో పెండింగ్లో ఉందని అక్కడ అడగాలని చెబుతున్నారని తాను మున్సిపల్ కార్యాలయంలో అధికారిని అడిగితే విస్తరణ పనులపై కేసు ఉందని చెబుతున్నారని కేసు వివరాలను వెల్లడించమని తాను కోరుతున్న పట్టించుకోవడంలేదని తెలిపారు. ముఖ్యంగా కేసు వివరాలు తమకు ఇస్తే న్యాయస్థానంలో జడ్జిని ప్రాధేయపడిన రోడ్డు విస్తరణకు న్యాయం చేయమని కోరుతామని తమ వివరాలు అందించాలని రాము ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాగే నిర్లక్ష్యం కొనసాగితే మున్సిపల్ కార్యాలయం ముందు తన నిరసన పోరాటం పెద్ద ఎత్తున చేస్తానని అన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన – మాజీ ఎంపీ నామ

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదర, సోదరీమణులకు బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, దయ, శాంతి మార్గాలను చూపిన క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి ఆచరణీయమని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించేందుకు దారి చూపుతాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో క్రైస్తవుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని, సామాజిక బాధ్యతను గుర్తు చేస్తాయని, క్రైస్తవ సోదరులు నిర్వహించే సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ పర్వదినం సందర్భంగా ప్రతి కుటుంబంలో ఆనందం



వెల్లివిరియాలని, రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని, క్రైస్తవ సోదర, సోదరీమణులు ఆనందోత్సవాల మధ్య క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## మళ్లీ రైతులకు యూరియా కష్టాలు



**అక్షర కలం సిద్దిపేట డిసెంబర్ 24 :**

సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు మండలంలోని పాలమాకుల గ్రామంలో బుధవారం పిఎసిఎస్ కేంద్రం వద్ద రైతులు యూరియా కోసం క్యూలైన్లో బారులు తీరారు. యూరియా స్టాక్ తక్కువ ఉందని సిబ్బంది చెబుతున్నారు. అయితే ఇతర ఎరువుల దుకాణాల్లో డిఏపి, ఫర్టిలైజర్స్ వంటివి కొనుగోలు చేస్తేనే యూరియా అమ్ముతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. సీజన్ మొదట్లోనే యూరియా కొరత ఉందంటే ముందు ముందు పరిస్థితి ఏంటని స్థానికంగా చర్చించుకుంటున్నారు.

## నిర్మాణ దశలోనే మందమర్రి కోర్టు? ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో?



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24:**



మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కోర్టు ప్రారంభం ఇంకా అనిశ్చితిలోనే కొనసాగుతుంది. కోర్టు భవనం పనులు ఇప్పటికీ నిర్మాణ దశలోనే ఉండటంతో, ప్రారంభ తేదీపై స్పష్టత లేకుండా పోయింది. దీంతో ప్రజలకు న్యాయం అందుబాటులోకి రావడం మరింత ఆలస్యం అవుతుంది. న్యాయ సేవలు ప్రజలకు దగ్గర కావాలన్న ఉద్దేశంతో కోర్టు మంజూరు చేసినప్పటికీ, నిర్మాణ పనులు నెమ్మదిగా సాగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పనుల పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, కోర్టు ఎప్పుడు ప్రారంభమవుతుందన్న ప్రశ్నకు అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రావడం లేదు. ప్రస్తుతం మందమర్రి పరిసర ప్రాంతాల ప్రజలు చిన్న చిన్న కేసులకైనా దూర ప్రాంతాల్లోని కోర్టులను ఆశ్రయించాల్సి వస్తోంది. దీనివల్ల సమయం, డబ్బు వృథా అవడమే కాకుండా, పేదలు, కూలీలు, వృద్ధులు న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కోర్టు నిర్మాణం పూర్తికాకపోవడం వల్ల ప్రజలకు న్యాయం ఇంకా దూరంగానే ఉందన్న భావన బలపడుతుంది. భవన నిర్మాణానికి సంబంధించిన నిధులు, పనుల పర్యవేక్షణ, అధికారుల నిర్లక్ష్యం వంటి అంశాలే ఈ జాప్యానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. "కోర్టు మంజూరు చేసి చేతులు దులుపుకోవడం కాదు, అది పనిచేసే వరకు బాధ్యత వహించాలి" అన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతుంది. మొత్తానికి, మందమర్రిలో కోర్టు భవనం ఇంకా నిర్మాణ దశలోనే ఉండటం ప్రజల సహనాన్ని పరీక్షిస్తోంది. సంబంధిత శాఖలు వెంటనే స్పందించి, నిర్మాణ పనులను వేగవంతం చేసి, కోర్టును త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. న్యాయం ఆలస్యం కావడం అన్యాయమే అన్న సత్యాన్ని అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉందని మందమర్రిలో కోర్టు మంజూరై ఎంతో కాలం గడిచినా ఇంకా నిర్మాణ దశలోనే ఉండటం దురదృష్టకరం. ప్రజలు చిన్న కేసులకైనా దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేసి, వెంటనే ప్రజలకు అందుబాటులోకి తేవాలని అడ్వకేట్ రాజలింగు మోతె కోరారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు సంగం. వెంకట పుల్లయ్య



**అక్షర కలం/ భద్రాచలం**

క్రిస్టమస్ సందర్భంగా భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం. వెంకటప్పయ్య, కేకును కట్ చేయడం జరిగినది. అదేవిధంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో భాగంగా ఆటో యూనియన్ కు టాటా మ్యాజిక్ యూనియన్ కు రేట్ల పట్టికను విడుదల చేయడం జరిగినది ఈ నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగినది అదేవిధంగాసంఘం.వెంకటపులయ్య మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తన కార్యాలయంలో మొక్కలు పంపిణీ చేయడం జరిగినది. ఈరోజు కార్యాలయం కు వచ్చిన లైసెన్స్ దారులకు వాహన రిజిస్ట్రేషన్ కు వచ్చిన యజమానులకు బ్యాగులు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ సంఘం.వెంకట పుల్లయ్య, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, భద్రాచలం యం ఆర్ ఓ, కార్యాలయ సిబ్బంది డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కామేశ్వరరావు, తిరుపతి, ఈ ఓ , ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



# క్రిస్మస్ పండుగ సంబరాల కార్యక్రమానికి హాజరైన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్వామి, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 :**

క్రిస్మస్ పండగను పురస్కరించుకొని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎస్వి ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వం నిర్వహించిన క్రిస్మస్ పండుగ సంబరాల కార్యక్రమానికి బుధవారం రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన మరియు గనులశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల సంక్షేమం కోసం ఎప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. ప్రపంచమంతటికి శాంతి, క్షమా గుణాలను అందించిన ఏసుక్రీస్తును స్మరించుకుంటూ క్రిస్మస్ పండుగలో పాలుపంచుకోవడం నాకు చిన్ననాటి నుండి అలవాటని వారిని అనుసరించి క్షమాగుణాన్ని నేర్చుకున్నానని అన్నారు. క్రైస్తవ సోదరులు సంతోషంగా క్రిస్మస్ పండుగను అందరి మధ్య జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా క్రిస్మస్ పండుగను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందని వాటిలో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు 27 వేలకోట్ల రూపాయలను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అందించింది అని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను చేపట్టిందని, త్వరలో కొత్త పెన్షన్ లను కూడా అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మీ మధ్యలో క్రిస్మస్ పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అందరు సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఈ క్రిస్మస్ పండుగ సంబరాల కార్యక్రమం ఏర్పాటుచేయడమైనదని తెలిపారు. కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని, ప్రజలను దేవుడు దీవించాలని ఆశించారు. అనంతరం ముఖ్య అతిథులు క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ సర్పంచ్ అనురాధ రమేష్, పాస్టర్లు, క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# విద్య ద్వారా సమూల మార్పులు...

### ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం....

### మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి....

**మెదక్,డిసెంబర్ 24 (అక్షర కలం):**



విద్య ద్వారా నే వ్యక్తి జీవితంలో సములమైన మార్పులు జరుగుతాయని కార్మిక శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, విద్య ద్వారానే వ్యక్తులలో సమూల మార్పులు జరుగుతాయి అన్నారు. చేగుంట గ్రామపంచాయతీకి కొత్త భవనం,చేగుంట మండలానికి డిగ్రీ కళాశాల మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. మొత్తం 38 మందికి గాను 3,804,408 రూపాయల చెక్కులను లబ్దిదారులకు అందించారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలైతున్నాయి అన్నారు. అర్హత గల వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరిత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు . వచ్చే సంవత్సరానికి నియోజకవర్గానికి మరో 3,500 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. పోయిన విద్యా సంవత్సరానికి 50,000 మంది టీచర్లను భర్తీ చేశామని, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల కరెంటు, సన్న బియ్యం లాంటి మహత్తర కార్యక్రమాల అమలైతున్నె అన్నారు. పింఛన్ల పెంపు విషయంలో ముఖ్యమంత్రి గారితో నిన్న సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. త్వరలోనే పింఛన్ల పెంపు కార్యక్రమం మొదలవుతుందన్నారు. దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు, పేదింటి ఆడపిల్లలకు ఉపయోగపడాలని గత ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లో సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి నిధులు మంజూరు చేయాలని తెలిపారు. ఇటీవల కురిసిన బారి వర్షాలకు పల్లెల్లో, తండాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని, ట్రాన్స్ఫార్మర్ సమస్యలు ,కరెంటు సమస్యలు, మంచినీటి సమస్యలు అంగన్వాడి సమస్యలు ఉన్నాయని, దుబ్బాక నియోజకవర్గం కోసం ప్రత్యక్ష సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని మంత్రికి వివరించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి ,శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర, తాసిల్దార్ ఆర్ ఐ, పాల్గొన్నారు.

# సజ్జాపూర్ ఘటనపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ విచారణ

### ఈనెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలి : కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

### సామాజిక సమానత్వం కోసం కమిషన్ కట్టుదిట్టమైన చర్యలు

**సంగారెడ్డి ప్రతినిధి, అక్షరకలం..**



కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న ఎస్సీ కుటుంబంపై దాడి ఘటనపై తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు బుధవారం గ్రామాన్ని సందర్శించి సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టారు. సజ్జాపూర్ గ్రామానికి చెందిన బేగరి రాములు ఇంటి షెడ్డు కూల్చివేసిన ఘటనపై బాధిత కుటుంబాన్ని కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనను పూర్తిగా అగ్రవర్ణాల దాడిగానే భావిస్తున్నామని కమిషన్ చైర్మన్ పేర్కొన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై ఇప్పటికే ఆరుగురిపై కేసులు నమోదు అయ్యాయని పోలీసు అధికారులు తమకు తెలిపారని అన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, చట్టప్రకారం తప్పనిసరిగా శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని కమిషన్ ఆదేశించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గ్రామంలో శాంతి భద్రతలు కట్టుదిట్టం చేయాలనిఅధికారులకు ఆయన సూచించారు. ఈ ఘటనను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, సామాజిక సమానత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని స్పష్టం చేశారు. గ్రామాలలో నివసించే ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లా కలిసి మెలిసి, శాంతియుత వాతావరణంలో జీవించాలని కమిషన్ చైర్మన్ కోరారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఈనెల 30వ తేదీన సజ్జాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డేను అధికారికంగానిర్వహించాలని జిల్లాయంత్రాంగాన్ని ఆదేశించారు. సివిల్ హక్కుల ప్రాముఖ్యతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సమానత్వం, న్యాయ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెరగాలని తెలిపారు. అంతకుముందు కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబు, కోహిర్ మండల కేంద్రంలోని సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలుర, బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, భద్రత దృష్ట్యా కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందుతున్నదీ లేదీ వివరంగా ఆరా తీశారు. మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. చదువుపై దృష్టి సారించి, పదో తరగతిలో జిల్లాకు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని అధికారులకు సూచించారు. అనంతరం కోహిర్ మండలంలోని శ్రీ సిద్ధి వినాయక ఆలయాన్ని కమిషన్ చైర్మన్, సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు రాంబాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ... సమాజంలో సమానత్వం, న్యాయం, సామరస్యాన్ని కాపాడటమే ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కమిషన్ ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈఓ ,ఇంచార్జ్ డిపిఓ జానకిరెడ్డి,సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, షెడ్యూల్ కులాల సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.



# నల్గొండ కాంగ్రెస్‌కు లీగల్ విభాగంలో బలం

## జిల్లా లీగల్, హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ విభాగ కన్వీనర్‌గా అఫ్రూజ్ ఖాన్ నియామకం





అక్షరకలం నల్గొండ

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టిఐ విభాగం నల్గొండ జిల్లా కన్వీనర్‌గా న్యాయవాది అఫ్రూజ్ ఖాన్‌ను నియమిస్తూ టీపీసీసీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు టీపీసీసీ లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టిఐ విభాగం చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంలో, న్యాయ పరిరక్షణ, మానవ హక్కులు, సమాచార హక్కు అంశాల్లో ప్రజలకు అండగా నిలవడంలో అఫ్రూజ్ ఖాన్ కీలక పాత్ర పోషించాలని టీపీసీసీ ఆశాభావం వ్యక్తం చేసింది.కాంగ్రెస్ పార్టీని మరింత బలపర్చడంతో పాటు, పార్టీ అగ్ర నాయకత్వం మార్గదర్శకత్వంలో పని చేయాలని పొన్నం అశోక్ గౌడ్ మొహమ్మద్ అఫ్రోజ్ కు సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ లీగల్ సెల్ చైర్మన్ అభిషేక్ మను సింఘ్వీ, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ పనిచేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నియామకంపై మహమ్మద్ అఫ్రూజ్ ఖాన్ హర్షం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు.నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల న్యాయ హక్కులతో అనుసంధానిస్తూ నిబద్ధతతో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతలను అప్పగించిన టిపిసిసి లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టిఐ విభాగం చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.తమకు ఎల్లప్పుడు తోడుగా ఉండి సహకారం అందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టిపిసిసి లీగల్, హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్టిఐ నల్లగొండ జిల్లా కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించబోతున్న మొహమ్మద్ అఫ్రోజ్ ఖాన్ కు నల్లగొండ జిల్లా చైర్మన్ నాంపల్లి నరసింహ, పట్టణ పుర ప్రముఖులు, న్యాయవాదులు, చక్రవర్తి శ్రీనివాస్, నాంపల్లి భాగ్య, మధుసూదన్, నరేష్, షబ్బీర్ ఖాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇచ్చిన ఈ పంచాయతీ ఆపరేటర్లు



ఎలిగేడు డిసెంబర్ 24 అక్షర కలం

ఈ పంచాయతీ విభాగంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు గత కొన్ని నెలలుగా జీతాలు అందడం లేదని. ఆపరేటర్ల సమస్యలు ఇబ్బందులు గురించి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు వినతి పత్రం ఇచ్చి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు ఈ పంచాయతీ ఆపరేటర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించి ఉన్నత స్థాయి అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ఈ పంచాయతీ ఆపరేటర్లు. సతీష్ తిరుపతి సంపత్ సుమన్ సురేష్ శ్రీనివాస్ శ్రీకాంత్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ లో ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

అక్షర కలం నాంపల్లి

క్రిస్మస్ అనేది ప్రేమ, శాంతి, కరుణలను బోధించే మహనీయుడైన యేసు క్రీస్తు జన్మదినం. ఈ పండుగ మనకు పరస్పర ప్రేమ, సహనభావం, సేవా మనస్తత్వాన్ని నేర్పుతుందని గాంధీజీ విద్య సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. బుధవారం నాడు నాంపల్లి గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శాంత క్లాస్ వివిధ వేషధారణలతో అలరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మన హృదయాల్లో ద్వేషాన్ని విడిచిపెట్టి, ఆనందాన్ని పంచుకోవాలి. పేదలకు సహాయం చేయడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం ద్వారా నిజమైన క్రిస్మస్ ఆనందాన్ని పొందగలం. ప్రేమ,



త్యాగాలకు ప్రతీకగా నిలిచేదే క్రిస్మస్ వేడుకలు అన్నారు ఏసుక్రీస్తు చూపిన ప్రేమ అనురాగాలు ప్రజల జీవనశైలికి క్రీస్తు మార్గం ద్వారా అనుసరణీయమని తెలిపారు..ఈ క్రిస్మస్ అందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలను తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు రాధారాణి, జయగీత, సుమలత మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా ట్రై సైకిల్స్‌ను అందజేస్తాం

### వాటిని సద్వినియోగం చేసుకోవాలి

### అవి వారి ఎదుగుదలకు దోహదపడతాయి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నల్గొండ జిల్లాలో అర్హత ఉన్న దివ్యాంగులందరికీ దశలవారీగా బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్ ను అందజేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.బుధవారం ఈసీఐఎల్







సహకారంతో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీ లో దివ్యాంగులకై ఏర్పాటు చేసిన బ్యాటరీ మోటార్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజావాణి, ఇతర సమయాలలో జిల్లాలో అనేకమంది దివ్యాంగులు తమకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్ కావాలని కోరిన కోరిక మేరకు ఈసీఐఎల్ యాజమాన్యంతో మాట్లాడి మొదటి విడతన జిల్లాలోని 105 మంది దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే మోటార్ సైకిల్ ఇప్పిస్తున్నామని, ముందుగా బుధవారం 50 మందికి వీటిని పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. దివ్యాంగులకు ఇచ్చిన బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. బ్యాటరీతో నడిచే సైకిల్లను దివ్యాంగులకు ఇవ్వడం ద్వారా వారు ఇంకా ఆర్థికంగా పైకి ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో వీటిని ఇప్పించడం జరిగిందని తెలిపారు. తాను జిల్లా కలెక్టర్ గా వచ్చిన అనంతరం జిల్లాలో దివ్యాంగుల సర్వే నిర్వహించడం జరిగిందని, ఆ సర్వేలో జిల్లాలో సుమారు 55,000 మంది దివ్యాంగులు ఉన్నట్లు తెలిసిందని, అందులో ఎంతో మందికి వివిధ రకాల దివ్యంగ పరికరాలు అవసరం ఉన్నట్లు గుర్తించామని, ముందుగా సుమారు 70 నుండి 80 లక్షల రూపాయల విలువచేసే బ్యాటరితో నడిచే మోటార్ సైకిళ్లు ఇప్పిస్తున్నామని, ఇందుకు ఆమె ఈసీఐఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈసీఐఎల్ నల్గొండ జిల్లాకు మరింత సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలలో బాలికలకు సంబంధించి టాయిలెట్లు, రక్తహీనత నివారణ, పౌష్టికాహారం, తదిత అంశాలలో సహకారం అందించాలని, ఇందుకుగాను ముందే ప్రతిపాదనలను సమర్పించడం జరుగుతుందని, నల్గొండ జిల్లా రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లా అని, గిరిజన ప్రజలు ఎక్కువగా ఉన్న జిల్లా అని తెలిపారు. దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్ లాగానే కృత్రిమ అవయవాలు అవసరం ఉందని, ఇందుకు సంబంధించి సర్వే నిర్వహిస్తున్నామని, సర్వే రిపోర్టు వచ్చిన తర్వాత ఆలింకో కు, ఈసీఐఎల్ కు సమర్పిస్తామని, ఈ విషయంలో సహకారం అందించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈసీఐఎల్ సిఎండి అనురాగ్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ లాంటి జిల్లాకు తమ సంస్థ ద్వారా దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. తమ సంస్థ చంద్రయాన్ తో పాటు, న్యూక్లియర్ పవర్ తయారీ వంటి అంశాలలో చేస్తున్నదని, సిఎస్ఆర్ నిధుల కింద సామాజిక కార్యక్రమాల్లో భాగంగా నల్గొండ జిల్లాలోని దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్లు సహకారం అందించినట్లు ఆయన వెల్లడించారు.



ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చర్య మేరకు మూడు చక్రాల సైకిళ్లు అందించినట్లు వెల్లడించారు. ఈసీఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రామస్వామి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కృష్ణ కుమార్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుబాబు, అలింకో డీజీఎం సందేశ్ సింగ్, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి తదితరులు మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఈసీఐఎల్ సిఎండి అనురాగ్ కుమార్ లు వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈసీఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ సాంబమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ కళ్యాణ్, అలింకో నుండి డాక్టర్ రవిశంకర్, సునీల్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# నేర నియంత్రణలో గణనీయమైన పురోగతి

### గత ఏడాదితో పోలిస్తే తగ్గిన నేరాల సంఖ్య

### ప్రజల సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమే ఫలితాలకు ప్రధాన కారణం

### 8,834 నుండి 8,493కు తగ్గింపు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

### వార్షిక ప్రెస్ మీట్ లో వివరాలను వెల్లడించిన ఎస్పీ

అక్షరకలం నల్గొండ

నల్గొండ జిల్లా పోలీసు శాఖ 2025 సంవత్సరంలో నేర నియంత్రణ, ప్రజల భద్రత, మహిళలు, పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ, ఆస్తి నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల నిర్మూలన, రోడ్డు భద్రత, సాధికారత, పోలీస్ సంక్షేమం వంటి అనేక కీలక రంగాల్లో గణనీయమైన పురోగతిని సాధించిందని జిల్లా పోలీసు అధికారి శరత్ చంద్ర పవార్ తెలిపారు.ప్రజల సహకారం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వృత్తిపరమైన దర్యాప్తు, సమర్థవంతమైన అభియోగాలే ఈ ఫలితాలకు ప్రధాన కారణమని ఎస్పీ పేర్కొన్నారు.

**నేరాల తగ్గుదల....**

2024తో పోలిస్తే 2025లో నల్గొండ జిల్లాలో మొత్తం నేరాలు 8,834 నుండి 8,493కు తగ్గాయి.తీవ్రమైన నేరాలు 221 నుండి 169కి తగ్గడం విశేషమని ఎస్పీ తెలిపారు. ప్రత్యేకంగా లాభం కోసం జరిగే హత్యలు, దోపిడీలు కేసులు ఏమి కాలేదు. హత్యలు, అత్యాచారాలు, చోరీలు, మోసాలు వంటి ప్రధాన నేరాల్లో స్పష్టమైన తగ్గుదల నమోదైంది.ఇది నివారణాత్మక పోలీసింగ్, గస్తీ, నిఘా చర్యలు సమర్థంగా అమలవుతున్నదానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**శిక్షల అమల్లో 103 శాతం వృద్ధి....**

నేరాల నియంత్రణతో పాటు న్యాయసేవలు అందించడంలో జిల్లా పోలీసు శాఖ దృఢమైన కట్టుబాటుతో పనిచేస్తోందని పేర్కొన్నారు.2025 జనవరి నుంచి డిసెంబర్ 20 వరకుఘోర



నేరాల కేసుల్లో రెండు మరణ శిక్షలు, జీవిత ఖైదు సహా మొత్తం 132 దోష సిద్ధులు సాధించారు.2024తో పోలిస్తే శిక్షల శాతం 103 శాతం పెరిగింది.ఫోరెన్సిక్, డిజిటల్ ఆధారాల సమర్థ వినియోగం, ప్రాసిక్యూషన్ విభాగంతో సమన్వయం వల్ల




నాణ్యమైన శిక్షలు ఖరారయ్యాయని తెలిపారు.

**ఆస్తి నేరాల్లో భారీ తగ్గుదల....**

2025లో ఆస్తి నేరాల నియంత్రణలో జిల్లా పోలీసు శాఖ గణనీయమైన పురోగతి సాధించింది.ఆస్తి నేరాల కేసులు 2024లో 700 కాగా 2025లో 637 కేసులు నమోదయ్యాయి. ఆస్తి నష్టం విలువ గత ఏడాది 15.17 కోట్లు కాగా రికవరీ 5.28 కోట్లు. 2025 సంవత్సరంలో ఆస్తి నష్టం విలువ 5.53 కోట్లు కాగా 3.33 కోట్లు రికవరీ చేశారు. ఆస్తి నేరాల గుర్తింపు36.47 శాతం నుండి 63.08 శాతం కు పెరుగుదలమొత్తం కేసుల గుర్తింపు శాతం64.57 శాతం నుండి 69.07 శాతం కు పెరిగింది.ఈ గణాంకాలు జిల్లా పోలీసుల దర్యాప్తు సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని ఎస్పీ తెలిపారు.

**సైబర్ నేరాల నియంత్రణ...**

సైబర్ నేరాల వల్ల బాధితులు కోల్పోయిన మొత్తం2024 వ సంవత్సరంలో 16.31 కోట్లు కాగా2025లో 4.62 కోట్లు.అవగాహననే ప్రదానం ఆయుధంగా భావించి డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో డి 4సి ఏర్పాటువిపిఓ వ్యవస్థ ద్వారా గ్రామాలు, పట్టణాల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సైబర్ మోసాలపై ప్రజల్లో చైతన్యం పెరిగిందని తెలిపారు.

**లోక్ అదాలత్...**

.లోక్ అదాలత్ ద్వారా 49,943 కేసులు పరిష్కరించబడ్డాయని జిల్లా ఎస్పీ తెలిపారు.నల్గొండ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ 24 గంటల నిరంతర పర్యవేక్షణ చేపడుతోందని వివరించారు.డ్రగ్ పెడ్లర్లు, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకున్నామని 53 మందిని అరెస్ట్,304.756 కిలోల గంజాయి స్వాధీనంవినియోగ దారులను గుర్తించి, మనోవిజ్ఞాన నిపుణుల సహాయంతో తల్లిదండ్రులతో కలిసి కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రాజెక్ట్ ‘శుద్ధి’....

బాలల దినోత్సవం 2025 సందర్భంగా ప్రారంభించిన ప్రాజెక్ట్ శుద్ధి ద్వారా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు గంజాయి సహ మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహనచిన్న వయసులోనే మత్తుమందుల రహిత జీవితం వైపు యువతను ప్రోత్సహించడమే లక్ష్యమని ఎస్పీ తెలిపారు.

**రోడ్డు భద్రత, ప్రత్యేక చర్యలు...**

జాతీయ, రాష్ట్ర రహదారులపై క్రమం తప్పకుండా హైవే పేట్రోలింగ్ ప్రమాదాలు తరచుగా జరిగే 109 గ్రామాల గుర్తింపు ఇప్పటివరకు 91 గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు పూర్తి చేసికౌన్సెలింగ్, శిక్షణ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి 4,832 మందికి కౌన్సెలింగ్ పాఠశాలలు, కళాశాలల్లో 420 మంది విద్యార్థులకు అవగాహనబ్లాక్ స్పాట్లు 2024తో పోలిస్తే 2025లో 11 బ్లాక్ స్పాట్లు తగ్గింపు. ప్రస్తుతం మొత్తం 30 బ్లాక్ స్పాట్లు వున్నాయి.

అక్షర కలం
APTELRNI No. 2009/27246

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి



అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24



: జిల్లాలోని జగదేవ్ పూర్ మండలంలోని తీగుల్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న మేజర్, మైనర్ రిపేర్లను పరిశీలించారు. వాటర్ కనెక్షన్, టాయిలెట్స్ లో ట్యాప్ లీకేజీలు చెక్ చేసుకోవాలని రిపేర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణిత కాల వ్యవధిలో పూర్తి అయ్యేలా పని చేయించుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. పిఎచ్ సి లోపల ఎల్లపుడు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ ఓపి రిజిస్టర్ వెరిఫై చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బందిని ఆదేశించారు. ప్రాంగణం బయట చెత్త చెదారం పిచ్చి మొక్కలు తొలగించాలని గ్రామపంచాయతీ అధికారులను ఆదేశించారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 :

జిల్లాలోని గజ్వేల్ పట్టణంలోని ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి పక్కన గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ హైమావతి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. వంటగది కెళ్ళి మధ్యాహ్న భోజన ఆహార



పదార్థాలను పరిశీలించారు. అన్నం, టమాటా గుడ్డు, రసం వండినట్లుగా సిబ్బంది తెలపగా మెనూ ప్రకారం కూరలు వండాలని మీ ఇష్టానుసారం చేస్తే సహించేది లేదని వంట సిబ్బందిని హెచ్చరించారు. గురుకుల ప్రాంగణం లోపల, బయట మొత్తం కలియ తిరిగారు. తరగతి లోపల, వరండాలో విద్యార్థుల సామాగ్రి పక్కన ఎక్కడి చెత్త అక్కడే ఉన్నందున పారిశుద్య సిబ్బంది పైన ఆగ్రహం వ్యక్తం చేసి ఇలా చెత్త మరియు శుభ్రంగా ఉంటే విద్యార్థులు అనారోగ్యానికి కారకులు అవుతారని పని తీరును మార్చుకోవాలని లేని యెడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడారు. మంచి క్రమశిక్షణ, అలవాట్లు అలవర్చుకోవాలని రోజు వ్యాయామం చెయ్యాలని చదువుతో పాటు ఆహారం బాగా తినాలని తెలిపారు. ఒక లక్ష్యం పెట్టుకుని సమయం వృధా చేయకుండా చదవాలని తెలిపారు. విద్యార్థులను ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. కామన్ డైట్ మెనూ పాటించట్లేదని మరియు గురుకులం లోపల శుభ్రంగా ఉంచనందుకు గాను ప్రిన్సిపల్ మరియు సిబ్బంది పైన కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారి కి ఫోన్ ద్వారా ఆదేశించారు. అనంతరం ప్రజ్ఞాపూర్ లో గల తెలంగాణ అల్పసంక్యకుల బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. గురుకులంలో వాష్ బేసిన్ నుండి నీరు వరండాలో చేరకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విద్యార్థులకు అల్పాహారంను తనిఖీ చేశారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని, ఆహార పదార్థాలు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. గురుకుల తరగతి గదులు, డార్మెటరీ, వరండాలో మొత్తం శుభ్రంగా ఉంచాలని సిబ్బందినీ ఆదేశించారు. విద్యార్థులకు మంచి క్రమశిక్షణ అలవాట్లతో విద్యాబుద్ధులు నేర్పించాలని ప్రిన్సిపల్ మరియు సిబ్బందిని ఆదేశించారు.

## సిద్దిపేట జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

అక్షర కలం సిద్దిపేట డిసెంబర్ 24 :

సిద్దిపేట జిల్లా ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు. పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికి శుభం చేకూరాలని అ ఏసు ప్రభును ప్రార్థించారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.



# హుస్నాబాద్ లో విద్య, వైద్యం వ్యవసాయంకు ప్రథమ ప్రాధాన్యత..

**పాల ఉత్పత్తిలో,పశు సంపదలో హుస్నాబాద్ అగ్రగామిగా ఉండాలి**

**నియోజకవర్గంలో మరిన్ని కోపరేటివ్ సొసైటీ లు ఏర్పాటు**

**నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలు ,పాఠశాల మౌలిక వసతులపై జనవరి 15 లోపు నివేదిక ఇవ్వండి.**

**రాత్రి సమయాల్లో స్కూల్ ప్రహరీ లోకి ప్రవేశించి మద్యం సేవిస్తే రౌడీషీట్ ఓపెన్ చేయాలి.**

**అకాడమిక్ ఇయర్ ప్రారంభం అయ్యేలోపు నియోజకవర్గంలో అన్ని పాఠశాలలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం**

**నియోజకవర్గ అభివృద్ధిపై జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్**

అక్షర కలం, సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24

హుస్నాబాద్ :

నియోజకవర్గంలో విద్య , వైద్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన కు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నామని అందులో భాగంగానే హుస్నాబాద్ కు శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ, 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో పాటు గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. హుస్నాబాద్ అభివృద్ధిపై బుధవారం మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. హుస్నాబాద్ లోని ఏడు మండలాలకు ఏడు మెడికల్ కాలేజీల ద్వారా సంక్రాంతి లోపు మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండలంలోని ప్రతి పౌరుడు ,ప్రతి పాఠశాల విద్యార్థికి హెల్త్ క్యాంప్ లు పరీక్షలు నిర్వహించాలని సూచించారు.ప్రైమరీ హెల్త్ సెంటర్లు ,సబ్ సెంటర్ ల పరిధిలో దీర్ఘ కాలికంగా చికిత్స పొందుతున్న వారి వివరాలు సేకరించి హైదరాబాద్ లో నాణ్యమైన చికిత్స అందిస్తామని తెలిపారు. గ్రామాల్లో వైరల్ ఫీవర్స్ రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నియోజకవర్గంలో తర్వాలో బసవతారకం, ఎంఎన్జె కాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో త్వరలో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల్లో అధికారులు వివో లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి స్టీల్ బ్యాంక్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలో 540 హెూటల్స్ కి 100 చొప్పున చాయ్ గ్లాస్ లు పంపిణీ చేశామని ఎక్కడ ప్లాస్టిక్ గ్లాస్ ల వినియోగం ఉండరాదని తెలిపారు. యాసంగి పంటలకు సంబంధించి వేసే పంటలు , ఎరువుల లభ్యత పై ఎక్కడ లోటు లేకుండా ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత నర్మేట లో ఉన్న ఆయిల్



ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభంతో పాటు మూడు రోజుల పాటు రైతు మేళా జరుగుతుందని ఒక్కో రైతు వేదిక నుండి 1000 మంది రైతులను తీసుకురావాలని ఆదేశించారు. హుస్నాబాద్



గ్రామీణ ప్రాంత నియోజకవర్గంగా ఇక్కడ పశుసంపద అధికంగా ఉందని పాల ఉత్పత్తిలో ఈ ప్రాంతాన్ని అగ్రగామిగా ఉంచాలని సూచించారు. యాసంగి వరి నారు కుళ్ళకుండా జింక్ చల్లడంతో పాటు నారు మడిలో ఉదయం చల్లటి నీరు తొలగించి వేడి నీరు పెట్టాలని సూచించారు. రైతులు వరి నాట్లు త్వరగా వేసేలా అవాహన కల్పించాలని ఏప్రిల్ కోతల సమయం సాగు నీటి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వెల్లడించారు. ఎఫ్సిఐ ,సింగిల్ విండో ద్వారా గోదాములు ఏర్పాటు చేస్తామని ఇప్పటికే మూడు మండలాలకు గిడ్డంగుల సంస్థ నుండి 10 వేల మెట్రిక్ టన్నుల గోదాం లు మంజూరైనట్లు తెలిపారు. ఎక్కడెక్కడైతే ఖాళీ భూములున్నాయో అక్కడ ఆయిల్ ఫామ్ వేసేలా చొరవ తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో మరిన్ని కోపరేటివ్ సొసైటీ లు ఏర్పాటు చేస్తామని ఇప్పటికే ఇందుర్తి ,సైదాపూర్ మండలంలో ఒకటి , అక్కన్నపేట , రామవరం సొసైటీ లు వచ్చాయని పేర్కొన్నారు. రైతు వేదికలకు ఉచిత కరెంట్ వచ్చేలా ప్రభుత్వం తో ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. రైతు వేదికల పారిశుద్ధ నిర్వహణ గ్రామపంచాయతీ సిబ్బంది చూసేలా కార్యచరణ రూపొందిస్తామన్నారు. రైతు వేదికల నుండి రైతులకు నిరంతర అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అవసరమైతే వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీ జానయ్య ఆధ్వర్యంలో మరింత శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. ఎక్కడ విద్యుత్ తీగలు వేలాడకుండా అదనపు పోల్స్ ఏర్పాటు చేయాలని ,అదనపు ట్రాన్స్ ఫార్మర్ ,ఓవర్ లోడ్ అయ్యే ప్రాంతాలపై జనవరి 15 లోపు నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నియోజకవర్గం లో ప్రతి పాఠశాల శుభ్రంగా ఉండాలని తెలిపారు. అక్కడ మీకు క్లియర్ ప్రారంభమయ్యేలోపు ప్రతి పాఠశాల భవనానికి పెయింట్స్ వేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్కూల్స్ పరిసరాల్లో ఈజీఎస్ కింద బుష్ క్లియరెన్స్ చేయాలని సూచించారు. స్కూల్స్ లో రాత్రి పూట ప్రహరీ దాటి ఎవరైనా లొపలికి ప్రవేశించి మద్యం సేవిస్తే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని ముగ్గురు కమిషనరేట్ల పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రతి స్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమీక్షా సమావేశంలో సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి ,వైస్ చైర్మన్ బంక చందు,శివయ్య, మెడికల్ ఆఫీసర్లు, ట్రాన్స్ కో ఏఈ, ఎంఏఓ, ఎంఈవో అధికారులు పాల్గొన్నారు.

# అత్యంత జనాధారణ పొందుతున్న “ప్రశాంతి హాస్పిటల్”

**పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్న ప్రశాంతి హాస్పిటల్**

**పేదలకు మరింత చేరువలో అధునాతన వైద్యం**

**నిత్యం అందుబాటులో వైద్యులు**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

వైద్యమే వ్యాపారంలా మారిన నేపథ్యంలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం కోసం విపరీతమైన ఫీజులు వసూలు చేసి రోగులను ఆర్థిక వనరులుగా భావించి రూ. లక్షలు సంపాదిస్తున్న పలు ప్రైవేటు ఆసుపత్రులు ఉన్న క్రమంలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ సేవలు చేస్తున్న హాస్పిటల్ ఖమ్మం లోని ప్రశాంతి హాస్పిటల్. ధనార్జన లేకుండా పేద ప్రజలకు అందుబాటులో ఉన్న ఫీజులతోనే అధునాతన వైద్యసేవలు అందిస్తున్న ప్రశాంతి హాస్పిటల్ కి పేద ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు. నగరం లో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గా ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాలలో పేదలకు అధునాతన వైద్యసేవలు అందిస్తూ.. నిత్యం అందుబాటులో వైద్యులు ఉంటూ ఎంతోమంది పేద ప్రజలు ప్రాణాలు కాపాడుతున్నారని ఖమ్మం జిల్లా పేద ప్రజలు పేర్కొంటున్నారు. అన్ని వర్గాల ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో ముందుకెళ్లుతూ.. ఐ ఎస్ ఓ, ఎన్ ఏ బీ హెచ్ గుర్తింపు పొంది అత్యున్నత వైద్య సేవలు




అందిస్తున్న ప్రశాంతి హాస్పిటల్ ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఈ మేరకు ప్రశాంతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ “అధినేత వైద్యులు భరత్ బాబు” మా హాస్పిటల్ నందు అన్ని రకాల అత్యవసర వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని పేద, మధ్య తరగతి ప్రజలకు మా వైద్య నిపుణులు అందుబాటులో ఉండి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం తో వైద్య సేవలు అందిస్తామని, ఈ అవకాశాన్ని ఖమ్మం జిల్లా, పరిసర ప్రాంతాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955